

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 78 | ది.29-5-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడు: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,మే 28 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. "ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం" అని మోదీ పేర్కొన్నారు.

## పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా
- పల్నాడు లాంటి సమస్యాత్మక జిల్లాలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాటు చేయాలన్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఈసీఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లపై పూర్తి సంతృప్తి
- ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ వెల్లడి
- భద్రతా ఏర్పాట్లను వివరించిన ఎస్పీ మల్లిక గార్గ్





**నర్సరావుపేట,మే 28 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లాలోని పార్లమెంటుతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపునకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా,డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ , ఎస్ పి మల్లిక గార్గ్ తదితరులతో కలసి సమీక్షా సమావేశం అనంతరం జె ఎన్ టీ యు కాకాని లోని కౌంటింగ్ కేంద్రం ,కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు ఇప్పటికే చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేసిన మూడంచెల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత సమీక్షా సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో అంతర్గత మూవ్ మెంట్ ను నియంత్రించాలని, సి.సి. కెమరాలకు సంబంధించి సెంట్రలైజేడ కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలనీ సూచించారు. కౌంటింగ్ జరిగేటప్పుడు ఎ మైనా అవాచనీయ సంఘటనలు కౌంటింగ్ సెంటర్లో, సెంటర్ బయట జరిగినట్లయితే సంబదిత రిటర్నింగ్ అధికారి వెంటనే స్పందించాలని తెలిపారు. కీలకమైన కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పలు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులకు చేయాల్సిన ఏర్పాట్లతో పాటు అత్యంత కీలకమైన భద్రతా ఏర్పాట్లపై మార్గనిర్దేశనం చేశారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు, జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.పోలింగ్ రోజున ఈ.వి.యం లు ధ్వంసం చేసిన కేసులలో ఉన్న వారిని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తర్వాత రోజున హింసాత్మక ఘటనలలో పాల్గొన వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించవద్దన్నారు రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలు వకేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తం పికెటింగ్ చేపట్టామన్నారు. డి.జి.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జూన్-3,4 మరియు 5 వ తేదీలలో మద్యం అమ్మకాలు నిషేదించాలని తెలిపారు. అగ్నిమాపక పరికాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాలను వస్తున్న వార్తలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని హొటల్స్ మరియు లాడ్జిలలో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. ప్రతి నియోజిక వర్గానికి ఒక పోలిస్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి అదనముగా బాడీ కమేరాలను అమర్చే విధంగా చర్యలు చేపట్టమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ బి లాత్కర్ పి.పి.టి ప్రజంటేషన్ అనంతరం మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. 700 మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులతో పాటు ఇతర సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ అనుబంధ విధుల్లో పాల్గొన నున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందర గోళానికి తావు లేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల్లోని ఓట్లను లెక్కించే ప్రక్రియలో భాగస్వాములుకానున్న కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజికవర్గానికి సంబందించి పోస్టల బ్యాలెట్ లెక్కింపుపై రిజర్వ్ తో కలిపి 145 మంది సిబ్బందిని, అసెంబ్లీ నియోజిక వర్గానికి సంబంధించి రిజర్వ్ తో కలిపి 131 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగినదని వార్కి ఈనెల 29వ తేదిన శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వివరించారు. పార్లమెంట్ నియోజిక వర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 18 టేబుల్ లు, అసెంబ్లీ నియోజికవర్గానికి 15 హాల్స్ లో ఈ.వి.యం కౌంటింగ్కి 14 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి 2 టేబుల్స్, మాచెర్ల, సత్తెనపల్లికి నియోజిక వర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కై 3 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 క్యూ ఆర్ కోడ్ స్కానర్లు ఈ.టి.పి.బి.యస్. కౌంటింగ్ కొరకు అందుబాటులో ఉన్నామన్నారు. 27 మంది సి.ఆర్.పి.యఫ్, డి.ఎ.ఆర్ సిబ్బంది -23 మంది, స్టేట్ సివిల్ పోలీస్ -34 మంది ఉన్నారని, మొత్తం 155 సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు కానీ లేదా వారి తరుపున ప్రతినిధులు కానీ రోజుకు 3 సార్లు స్ట్రాంగ్ రూంలను ఫిజికల్ గా పరిశీలించుకునేందుకు అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు.

## సోనియాగాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

- రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించిన రేవంత్ రెడ్డి
- దాదాపు అరగంటపాటు జరిగిన సమావేశం
- అంతకుముందు, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి సమావేశం




**హైదరాబాద్,మే 28 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆమెను ఆహ్వానించారు. దాదాపు అరగంటపాటు ఈ సమావేశం జరిగింది. అంతకుముందు, ముఖ్యమంత్రి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఆయననూ వేడుకలకు ఆహ్వానించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయిన ందున అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

## తాతకు నివాళు లర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

**హైదరాబాద్,మే 28 (వార్తాప్రభ) :** టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో ఆయన మనవళ్లు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ అంజలి ఘటించారు. తెల్లవారు జామునే ఘాట్ వద్దకు చేరుకుని తాతను స్మరించుకున్నారు.

## కాంబోడియాలో చిక్కుకున్న యువతను రాష్ట్రానికి తీసుకురావాలి: చంద్రబాబు



**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఢిల్లీ మద్యం విధానం కేసు కేసీఆర్‌కు ముందే తెలుసున్న ఈడీ



**న్యూఢిల్లీ,మే 28 (వార్తాప్రభ) :** ఢిల్లీ మద్యం విధానం, రిటైల్ స్కాం గురించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ముందుగానే కేసీఆర్‌కు చెప్పారని ఈడీ సంచలన విషయం వెల్లడించింది. ఢిల్లీ హైకోర్టులో కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలోనే తన టీమ్ సభ్యులు బుచ్చిబాబు, అభిషేక్, అరుణ్ పిళ్లైలను కవిత తన తండ్రికి పరిచయం చేసినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. కవిత పరిచయం చేసిన వారి నుంచి కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారని, ఆ తర్వాత బుచ్చిబాబు సమీర్ మహేంద్రను కేసీఆర్‌కు పరిచయం చేసినట్లు చెప్పారు. కవిత తన నాలుగు ఫోన్లలోని ఆధారాలను ధ్వంసం చేశారని ఈడీ కోర్టు దృష్టికి తీసుకు వచ్చింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈరోజు వాదనలు ముగియడంతో హైకోర్టు జడ్జి తీర్పును రిజర్వ్ చేశారు.

## ప్రముఖ సినీనటుడు చిరంజీవికి గోల్డెన్ వీసా



**హైదరాబాద్, మే 28 (వార్తాప్రభ) :** ప్రముఖ సినీ నటుడు చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. ఇటీవల పద్మవిభూషణ్ గెలుచుకున్న చిరంజీవికి తాజాగా గోల్డెన్ వీసా దక్కడంతో అభిమానుల ఆనందానికి అంతేలేకుండా పోయింది. నెట్టింట ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుందన్న విషయం తెలిసిందే. ఇన్వెస్టర్లు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ వీసాను అందిస్తోంది. గతంలో భారత చిత్రపరిశ్రమకు చెందిన షారుఖ్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ తదితరులు గోల్డెన్ వీసా అందుకున్నారు. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ కథ, రూ. 200 కోట్ల బడ్జెట్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని సమాచారం. మూవీలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌ల పేర్లను చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నటనకు విశ్వవిద్యాలయం ఎన్‌టీఆర్ : బాలకృష్ణ

- ఎన్‌టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఎన్‌టీఆర్ ఘాట్‌లో బాలకృష్ణ నివాళులు
- రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు అంటూ ప్రశంస
- ఎన్‌టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారన్న బాలకృష్ణ



**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** ఎన్‌టీఆర్ 101వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ఘాట్‌లో నటుడు నందమూరి బాలకృష్ణ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్ అని, ఆయన స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన ఎన్‌టీఆర్ మొదట చదువుకే ప్రాధాన్యత ఇచ్చారని, ఆ తర్వాత చిత్రరంగంలోకి వచ్చారన్నారు. ఆయన అంటే నవరసాలకు అలంకారం అని అన్నారు. నటనకు విశ్వవిద్యాలయం అని కొనియాడారు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతున్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు అని ప్రశంసించారు. ఎన్‌టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక వైద్యులు, న్యాయవాదులు, అభిమానులను రాజకీయాల్లోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారన్నారు. ఆయన తీసుకొచ్చిన పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని ఈ సందర్భంగా బాలకృష్ణ గుర్తు చేశారు.

## కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించండి

- వెస్ట్ జోన్ ఎసిపి మురళీ కృష్ణారెడ్డి
- వివిధ పార్టీ నాయకులతో అవగాహన సదస్సు





**ఇబ్రహీంపట్నం, మే 28 (వార్తాప్రభ) :** సాధారణ ఎన్నికలు ఎంత ప్రశాంతంగా జరిగాయో కౌంటింగ్ ప్రక్రియ కూడా అంతే ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని పశ్చిమ జోన్ ఏసీపీ పి.మురళీకృష్ణా రెడ్డి కోరారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ ను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కౌంటింగ్ తర్వాత గొడవలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని చెప్పారు. కౌంటింగ్ రోజు గొడవలు జరగకుండా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. 144, 30 సెక్షన్లు అమలులో ఉన్నందున శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు, ఏజెంట్లు, నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఏజెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లేవారు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో హొటళ్లు, లాడ్జిలు కల్యాణ మండపాలను 3, 4 తేదీల్లో అద్దెకు ఇవ్వవద్దని ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై ఐరన్ బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు మూడంచెల భద్రత ఉందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించేది లేదన్నారు. కౌంటింగ్ రోజు గొడవలు జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలకు, కల్యాణ మండపాలు, ప్రధాన కూడళ్లు, పార్టీ కార్యాలయాల్లో ఎల్ఈడీ స్క్రీన్ ల ఏర్పాటు, డీజేలు, సౌండ్ బాక్సులకు అనుమతి లేదన్నారు. రాజకీయ నాయకులు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, జన సమీకరణ చేయొద్దని సూచించారు. సదస్సులో సీఐ ఎం.సత్యనారాయణ, ఎస్సై యు.పాపారావు, వైసీపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించాలి : జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం,మే 28 (వార్తాప్రభ) :** జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం గెలిచిన, ఓడిన పార్టీ అభ్యర్థులు సంయమనంతో వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని విధాలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. మంగళవారం సాయంత్రం ఆయన తన ఛాంబర్ లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఏజెంట్లతో ఓట్ల లెక్కింపు రోజున పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వచ్చే జూన్ 4వ తేదీన కృష్ణా యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకే మొదలవుతుందని, కేంద్రానికి ముందుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ఏజెంట్లు సంబంధిత అధికారులకు వివరాలను అందించి ముందుగానే పాసులు పొందాలని సూచించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కోసం వచ్చే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు, వారి వాహనాల కోసం వివరాలను అందించి పాసులు పొందాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు గాని లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని ఎట్టి పరిస్థితులలో అనుమతించేది లేదని, తెచ్చిన ఫోన్లను మొబైల్ కౌంటర్ వద్ద విడిచి పెట్టవలసి ఉంటుందని తెలిపారు. గెలుపోటములు సహజమని, గొడవలు చేసినంత మాత్రాన ఫలితాలు తారుమారు కావని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు ఇతర అభ్యర్థులను ఉద్దేశించి కించపరుస్తూ మాట్లాడరాదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూముకు చేర్చేంతవరకు అభ్యర్థులు వారి ఏజెంట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ ప్రక్రియను అంతా వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫలితాలు వెలువడిన అనంతరం గెలిచిన, ఓడిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు గాని, అనుచరులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి గొడవలు, హింసకు పాల్పడరాదని, దీనిపై హితవు పలికే విధంగా వీడియో సందేశం పంపాలన్నారు. గెలిచిన తర్వాత ఊరేగింపులు, డీజేలు, లౌడ్ స్పీకర్లకు ఎలాంటి అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి వచ్చే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎటువంటి ఆయుధాలతో ప్రవేశించరాదని, ఎవరూ ఎటువంటి మత్తు పానీయాలు సేవించి రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, పోటీ చేస్తున్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్

- మైలవరం ఎన్డీయే కూటమి అభ్యర్థి వసంత



**ఇబ్రహీంపట్నం,మే 28 (వార్తాప్రభ) :** తెలుగు జాతి గర్వించదగ్గ నేత నందమూరి తారక రామారావు అని మైలవరం ఎన్డీయే కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి టీడీపీ కార్యాలయాల్లో టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటాలకు వసంత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశ రాజకీయ రంగాన్ని, తెలుగు సినిమా రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**బుధవారము, మే 29, 2024**



**రాహుకాలం** - 12:14 నుండి 13:52 వరకు

**యమగండం** - 07:19 నుండి 08:58 వరకు

**అమృత ఘడియలు** - 21:36 నుండి 23:08 వరకు

**దుర్ముహుర్తం** - 11:34 నుండి 12:26 వరకు

**తిథి** - షష్ఠి 13:40 వరకు

**నక్షత్రం** - శ్రవణం 08:38 వరకు

# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టరు హిమాన్స్ శుక్లా




**అమలాపురం,మే 28 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి తరుపు ఏజెంట్లు ఈ లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించడంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టరు జిల్లాఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా కోరారు. కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ తీరు పట్ల ఆయన అవగాహన కల్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా అధికారులు అన్ని ఏర్పా ట్లు చేశారన్నారు.ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ సూపర్ వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్ల కు, సూక్ష్మ పరిశీల కులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగిసిన పిదప చెయ్యేరు ఇంజనీరింగ్ కాలేజీల్లోని స్ట్రాంగ్ రూములలో పటిష్టమైన భద్రత నడుమ భద్రపరచడం జరిగిందన్నారు. జూన్4వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవు తుందని. ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ హాల్లో ప్రతి నియోజకవర్గానికి టేబుళ్లు ఏర్పాటు చేసామన్నారు.పోస్టల్ బ్యాలెట్ల,సర్వీస్ ఓటర్ల లెక్కింపు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి ప్రతి నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్ కొరకు ఒక టేబుల్ సర్వీస్ ఓటర్ల కొరకు మరొక టేబుల్ వెరసి రెండు టేబుళ్ళు కేటాయించి మూడు రౌండ్లలో సుమారుగా 18,000 ఓట్లు లెక్కించ నున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో 1644 పోలింగ్ కేంద్రాలలో జిల్లావ్యాప్తంగా ఉన్న 15,31,410 మంది ఓటర్లలో 12,84,008 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని ఆయన తెలిపారు ఈ ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం 88 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పార్లమెంట్ నియోజకవర్గానికి 82 టేబుళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రామచంద్రాపురం అసెంబ్లీ నియోజ కవర్గంలో 24 రౌండ్లలో , ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 19 రౌండ్లలో, అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో 20 రౌండ్లలో, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 15 రౌండ్లలో,పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 18 రౌండ్లలో, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 26 రౌండ్లలో, మండపేట అసెంబ్లీ నియోజ కవర్గంలో 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తికానున్నదన్నారు.పోటీలో ఉన్న అభ్యర్థులు,ప్రధాన ఎన్నికల ఏజెంట్లు, లెక్కింపు సిబ్బందికి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశామని లెక్కింపు ఏజెంట్ల కొరకు మాత్రం వేరే మార్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓటర్ల లెక్కింపు పర్యవేక్షణకు సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఉన్న తహాశీల్దార్లు వారి పరిధిలోని డిప్యూటీ తాసిల్దారులను నియమించామన్నారు.లెక్కింపు ప్రక్రియ గోప్యతను కాపాడుతూ ఎటువంటి అపోహలకు తావు లేకుండా స్పష్టతతో లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో సీసీ కెమెరాలు చిత్రీకరణ పర్యవేక్షణలో చేపట్టడం జరుగుతుందని ఆయ న స్పష్టం చేశారు.జిల్లాలో ఏడు అసెంబ్లీ,అమలాపురం పార్ల మెంటుకు సంబంధించి ఓట్ల లెక్కింపు కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.కౌంటింగ్లో అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టామని కౌంటింగ్ కేంద్రాల వద్ద కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేశామని.కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన శాంతి భద్రతల పరిరక్షణకై పటిష్ట బందోభస్తును ఏర్పాటు చేశామన్నారు.ప్రతి రౌండ్ పూర్తి కాగానే ఫలితాలను వెల్లడించేలా ఏర్పాటు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ టి.వైద్యనాథ శర్మ, భారతీయ జనతా పార్టీ తరఫున దూరి రాజేష్ ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వడ్డి నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున కేఎస్ఎల్ భవాని,సిపిఐ తరుపున కారం వెంకటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున పెయ్యాల పవన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోండి -సిహెచ్.రత్నకుమారి





**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** దివ్యాంగ బాలల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవా లని సహిత విద్యా ఉపాధ్యాయురాలు సిహెచ్. రత్నకుమారి మంగళవారం తెలిపారు. దివ్యాంగ బాలబాలికల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం వారికి అందిస్తున్న సేవలను ప్రతి దివ్యాంగ బాలబాలికలు వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో దివ్యాంగ బాలల కోసం అన్వేషణ ప్రారంభించామని రత్న కుమారి తెలిపారు.బాలబాలికల గుర్తింపు,నమోదు కార్యక్రమాన్ని మే 1 వ తేదీ నుంచి ప్రారంభించామని ,ఈ కార్యక్రమం జూన్ 9 వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె వెల్లడించారు. ఈ సర్వేలో గుర్తించబడిన దివ్యాంగ బాలలు స్థానిక పాఠశాలల్లో గానీ, మండల భవిత సెంటర్లోగాని జాయిన్ చేరడం ద్వారా వారి వైకల్యానికి అనుగుణంగా పలు థెరపీలు అందించడం జరుగుతుందన్నారు.తీవ్ర వైకల్యం కలిగిన విద్యారులకు కూడా పాఠశాలలో నమోదు కావడం ద్వారా వారికి అవసరమైన శిక్షణ ను ప్రతి శనివారం ఇంటి వద్దనే అందించడం జరుగుతుందన్నారు.భవిత సెంటర్లకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా భత్యం అందించడం జరుగుతుందని, అలాగే తల్లిదండ్రుల సాయంతో పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులకు ఎస్కార్ట్ సౌకర్యం,బాలికల అలవెన్స్, ఫిజియోథెరపీ వంటి సేవలను ప్రభుత్వం అందజేస్తుంది తెలియజేశారు.ప్రతి దివ్యాంగ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె కోరారు.ఈ సర్వే కార్యక్రమాన్ని తనతో పాటు సహిత విద్యా ఉపాధ్యాయులు యమ్.రాజు అంగనవాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు,గ్రామ సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరుగుందని రత్నకుమారి తెలిపారు.

## జాతీయ గీతాలు దేశానికి ఆదర్శం

● గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్





**విజయవాడ, మే 28 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా మంగళవారం ఉదయం మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నీతి కథలు చదివించి చెప్పిండమైనది. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి. సుబ్బన్న గణితంలో శిక్షణ ఇవ్వడమైనది.టీచర్ కె.కనక దుర్గా దేవి నీతి కథలలో శిక్షణ ఇవ్వడమైనది.రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి యోగా, ధ్యానం, తెలుగు పద్యాలు, శ్లోకాలలో శిక్షణ ఇవ్వడమైనది.తదుపరి కేంద్రియ విద్యాలయం రిటైర్డ్ టీచర్ యం. అనురాధ విద్యార్థులకు జాతీయ గీతాలు, జాతీయ పద్యాలలో, శిక్షణ మరియు వాటి భావాలను తెలియజేయడమైనది. తదుపరి గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ ఒక దేశం యొక్క జాతీయ గీతాలు దేశానికి గర్వకారణం, మరియు దాని పౌరులలో దేశభక్తి, ధైర్యం మరియు జాతీయ భావాన్ని ప్రేరేపిస్తాయని అన్నారు. ఇది దేశం పట్ల గౌరవాన్ని చూపించటానికి మరియు ఐక్యత మరియు సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మార్గమని అన్నారు. ఇది స్వేచ్ఛ, సార్వభౌమాధికారం మరియు దేశం యొక్క గొప్ప సాంస్కృతిక చరిత్రకు చిహ్నం అన్నారు. పాఠశాలలో పిల్లలను చిన్ననాటి నుండి దేశ భక్తి యొక్క సానుకూల ప్రకంపనలు పెంపొందించడానికి మరియు వారికి దేశం పట్ల గౌరవం మరియు గర్వాన్ని పెంపొందించ డానికి సహాయ పడుతుందని అన్నారు. కనుక ప్రతి విద్యార్థి దేశభక్తి గీతాలు సాధనచేసి ఆలపించాలని అన్నారు. తదుపరి చెస్, క్యారమ్స్ ఆటల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడమైనది.ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొనడమైనది.

## పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని తపన పడిన ఎన్టీఆర్

● తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకలలో టి.డి.పి.నేత కాప్రా శ్రీనివాసరావు



**నూజివీడు,మే 28 (వార్తాప్రభ) :** పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్న ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ కాపా శ్రీనివాస రావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన ఆచరణ తెలుగు వాడి గుండెల్లో ఎప్పుడు స్ఫూర్తి నింపుతూనే ఉంటుందని ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని రికార్డు స్థాయిలో 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కి సాధ్యం అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ వృద్ధులకు పెన్షన్ పథకం నేడు లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని, అన్న ఎన్టీఆర్ మొదలుపెట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళ్లారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్ , నూజివీడు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు , నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి , రాష్ట్ర ఎస్.టి. సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, తెలుగుదేశం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగువాడి గుండె గుడిలో కొలువైన యుగపురుషుడు ఎన్టీఆర్ - తెదేపా

● జి.కొండూరు లో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** తెలుగు వాడి గుండె గుడిలో కొలువైన యుగపురుషుడు ఎన్టీఆర్ అని టీడీపీ జి.కొండూరు మండల కమిటీ నాయకులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌమ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, నేషనల్ ఫ్రంట్ మాజీ అధ్యక్షులు దివంగత నేత డా. నందమూరి తారక రామారావు 101వ జయంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో రామ రాజ్యాన్ని తలపించిందని కొనియాడారు.పేదలకు కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టిన ఏకైక సంఘసంస్కర్త నందమూరి తారక రామన్న అని అన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, వృద్ధాప్య పింఛన్లు వంటి ఎన్నో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రాముడు అని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, బూరుసు శివ, బొర్రా అశోక్ ,పచ్చిగోళ్ళ రామారావు, పజ్జూరు రామకృష్ణ , బద్దెర వెంకటేశ్వరరావు,రామి శెట్టి శ్రీనివాసరావు,వేముల వెంకటకృష్ణ, రామిశెట్టి శ్రీనివాసరావు, కేసర వెంకటేశ్వర రెడ్డి,పటాపంచల నరసింహారావు, బాదినేని సీతారామరాజు, కొండపల్లి శివరామకృష్ణ, రేబాని శీను, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, నూతక్కిసునీల్ , ఆనందరావు,ఆర్ఆర్ సూరిబాబు, గరిమెళ్ళ శీను, గాంధీ , గరికపాటి స్వామి దాసు, లాజరు , ఉమ్మడి వెంకటస్వామి పజ్జూరు విజయకుమార్, కందుల విశ్వకుమార్, రేణిమడుగుల శివయ్య ,పజ్జూరు సాంబశివరావు, చందా ఏడుకొండలు, మండాది కోటేశ్వరరావు,గాలి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్నతోనే ఘన నివాళి:మండపాక సుబ్బు



**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇచ్చినపుడే ఘనమైన నివాళి అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు.ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండపాక సుబ్బు, మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి, జిల్లా బిజెపి నాయకుడు వనము శెట్టి సుబ్బారావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ, మండపాక వీర వెంకట సత్యనారాయణ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ రెండు సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా పులి పద్మ కుమారి తనయుడు డానియల్ మనోహర్ జన్మదిన వేడుకలలో భాగంగా పేదలకు భోజన వసతి కల్పించారు. మండపాక సుబ్బు మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు గుడ్డ అందించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు.త్వరలో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. ఈ కార్యక్రమానికి అండగా ఉన్న ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, ఉప్పు మురళీకృష్ణ, అన్నపరెడ్డి గంగాధరం, మండపాక నాగబాబు, ఏలూరు బాజీ, కర్రి వీరబాబు, అడపా జగదీష్, ఖాసిం లకు ధన్యవాదాలు తెలిపారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ, మండపాక వీర వెంకట సత్యనారాయణ, టిడిపి కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై వాహనదారుల అసహనం

● కలెక్టరుకు ఫిర్యాదు, నిరసన



**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తీరును నిరసిస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ జే నివాస్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కాకినాడ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారుల వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ విషయంపై ద్విచక్ర వాహనదారులు మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయానికి వచ్చి పోలీసులు వ్యవహరించిన తీరు,దౌర్జన్యంపై ఫిర్యాదు చేశారు.తమను కావాలనే ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్ని ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివి ఉన్నా ఏదో ఒక సాకుతో అనవసరన పత్రాలు అడిగి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వాహనదారులు ఆరోపించారు. తాము రోజువారి కూలి పనులు చేసుకుంటూ వెళుతుంటే వాహనాలను బలవంతంగా లాక్కొని కాకినాడలోని కలెక్టరేట్ వెనుక ఉన్న డిఎస్పీ కార్యాలయంలోకి చేర్చారన్నారు.ఈ విషయాన్ని సోమవారం రాత్రి అడిగితే మంగళవారం ఉదయం 10 గంటలకు డిఎస్పీ కార్యాలయానికి రావాలని వాహనాలు ఇచ్చేస్తామని చెప్పడంతో తాము ఇళ్లకు వెళ్లిపోయామన్నారు. తిరిగి మంగళవారం ఉదయం వచ్చి అడిగితే పోలీసులు సంబంధం లేని సమాధానాలు చెప్పడమే కాక కొందరిపై దౌర్జన్యం చేశారని ఆ వాహనదారులు వాపోయారు అందువలనే తాము కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వచ్చామని తెలిపారు. ఈ విషయంపై అక్కడ ఉన్న పోలీసులను అడగగా అన్ని తనిఖీలు నిర్వహిస్తున్నామని పత్రాలు లేని వాహనాలు ఆపుతున్నామన్నారు.అలాగే రెండు రోజులలో జిల్లా ఉన్నతాధికారులతో వీరికి పోలీసులు నిబంధనలపై వివరిస్తామన్నారు.అంతవరకు వారు ఎటువంటి ఇబ్బందులు పడవద్దని ఎవరి వాహనాలను వారికే ఇచ్చివేస్తామని పోలీసులు చెప్పారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్ : మాజీ మంత్రి కామినేని



**కైకలూరు,మే 28 (వార్తాప్రభ) :** టీడీపీ వ్యవస్థాపకుడు కీ.శే. నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా, ఈ రోజు కైకలూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్,మరియు టీడీపీ నేతలు, ఎన్డీఏ కూటమి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.ఎన్టీఆర్ తెలుగువారికి ఆరాధ్య దైవము, అయన కారణజన్ముడు మన తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, ప్రజల వద్దకు పాలన మహిళలకు రిజర్వేషన్లు,బీసీలకు గుండెల్లో ఉన్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ . రెండు రూపాయిలు కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఆయనిది. ఆయన నాతో చాలా ఇష్టంగా ఉండేవాళ్ళు ఆయన ఏ మీటింగ్ కి వెళ్ళినా నేను పక్కన ఉండాలి.అనేవాళ్ళు నేను అడగకుండానే ఆయన నాకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు.ఎన్టీఆర్ నాకు తండ్రి తర్వాత తండ్రి సమానులు అని తెలియజేశారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళి



**విజయవాడ రూరల్,మే 28 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామంలో విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మాదు శివరాం ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు గంపా కృష్ణ శ్రీనివాస్ యాదవ్, బోకినల తిరుపతిరావు, యార్కరెడ్డి కోటిరెడ్డి, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మాదు మహేశ్వర రావు, యార్కారెడ్డి వెంకటరెడ్డి, ఆరేపల్లి తరుణ్, తల్లిబోయిన నరసింహారావు, దేవులపల్లి మాధవరావు, వల్లూరి వెంకట శివ,వింత శివారెడ్డి, కందుల లీలా కృష్ణ, ఢిల్లీ కోటేశ్వరరావు, బేతపూడి ముత్తయ్య, బేతపూడి మురళి, మిర్రంపల్లి రాంబాబు, భూక్య భాస్కర్ నాయక్, గునిశెట్టి శంకర్, గుడిసె శ్రీను, నూతలపాటి బాబురావు, పెయ్యల నాగరాజు, ఆరేపల్లి వీరాంజనేయులు, బేతపూడి శ్రీనివాసరావు, నూతలపాటి బాబురావు, గూండాల వెంకటేష్, కొండేటి వెంకట బసవయ్య, అంగజాల శివయ్య, మరీదు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి యెర్నేని సీతాదేవికి నివాళులు అర్పించిన కృష్ణా మిల్క్ యూనియన్



**పెడన,మే 28 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు రాష్ట్ర మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి మృతి చెందిన నేపథ్యంలో ఆమె భౌతిక కాయానికి కృష్ణా మిల్క్ యూనియన్ మంగళవారం నివాళులు అర్పించింది. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తో పాటు పాలకవర్గం సభ్యులు కలిదిండి మండలం కొండూరు గ్రామంలోని ఆమె స్వగృహం వద్ద ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులుగా గాను రాష్ట్ర మంత్రిగా రైతాంగ సమస్యలపై వారు చేసిన కృషిని కొనియాడటం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ పరుస్తూ కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు జిల్లాపాలకవర్గ సభ్యులు పెడన జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ గుడ్లవల్లేరు పాలశీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ ఇతర సభ్యులు అధికారులు వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బట్టర్ మిల్క్ పంపిణీ



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో బిజెపి తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు తల్లిదండ్రుల 56వ పెళ్లిరోజు సందర్భంగా బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెనుగొండ విజయ రావు బేబీ సరోజినీ దంపతులు కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ లో వరల్డ్ హంగర్ డే

**–కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ రోజా దేవి**





**కూకట్ పల్లి, మే 28 (వార్తాప్రభ)**మలబార్ గోల్డ్ డైమండ్స్ కూకట్‌పల్లి బ్రాంచ్ లో జరిగిన వరల్డ్ హంగర్ డే కార్యక్రమానికి మలబార్ గోల్డ్ కూకట్ పల్లి స్టోర్ హెడ్ కె.ఎస్.శ్రీనివాస్ తో కలిసి ముఖ్యఅతిథితులుగా పాల్గొనకార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ.. మంగళవారం కూకట్ పల్లి మలబార్ గోల్డెన్అండ్ డైమండ్స్ కూకట్ పల్లి స్టోర్ లో నిర్వహించిన వరల్డ్ హంగర్ డే కార్యక్రమం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.'ఆకలి– రాహిత ప్రచారం' సాధన దిశగా మలబార్ గోల్డ్ సంస్థ చేపట్టిన ఆహార ప్యాకెట్ల పంపిణీ 31,000 వేయి నుండి 51000 వేయి వరుకు పెంచి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారని, వారికి రోజు ఒక్క పూట భోజనం అందించి ఆకలి తీరుస్తున్న గోల్డెన్ %డ% డైమండ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ రావు నగర్ కాలనీ సభ్యులు రాజు మరియు నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా 50 మంది వృద్ధ మహిళలకు వితంతువులకు చీరలు పంపిణీ.

**టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆండ్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి.**



**కలిదిండి మే 28 (వార్తా ప్రభ)** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు.కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి 50 మంది వృద్ధ మహిళలకు ,వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. తదానంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కూడు, గూడు ,గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలో అధికారంలోకి తీసుకొచ్చి, సమాజమే దేవాలయం,ప్రజలే నా దేవుళ్ళు అనే స్ఫూర్తితో రాజకీయాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావు దని పటేల్ పట్వారి వ్యవస్థ,కరణం, మునసుబుల వ్యవస్థలను తొలగించి, తెలుగువారికి ఆరాధ్యుడు అయ్యాడని, కొనియాడారు.రాష్ట్ర రాజకీయాలతో పాటు కేంద్ర రాజకీయాలను సైతం చక్రం తిప్పిన ఘనత ఎన్టీఆర్ దని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నందమూరి తారక రామారావు కి భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, పంచాయతీ ఉ వ సర్పంచ్ కోక సుజాత,తిరుమణి పాండురంగారావు,కోపనాతి వెంకటేశ్వరరావు,తిరుమణి గోపాలకృష్ణ,నల్లమోతు వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, దున్న సత్యనారాయణ, రాజనాల పరుశురామయ్య, కోపనాతి విష్ణు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు,తిరుమణి చిన్ని కృష్ణ,తిరుమణి నాగరాజు,బొడ్డు వెంకటేశ్వరరావు( బుజ్జి) కోపనాతి శంకర్రావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్



**నందవరం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల పరిధిలోని, కనకవీరు గ్రామంలో దివంగత ఎన్టీఆర్ 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్న ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా నందవరం మండలం కనకవీడు గ్రామం తెదేపా యువ నాయకుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు నుంచి ఆయన అడుగుజాడలో నడుస్తున్న కార్యకర్తలు అభిమానులు ఎప్పటికీ వారిని మరవకుండా ఆయన అడుగుజాడల్లో 41 సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటం చేసిన కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీటీసీ నారాయణ, టిడిపి గ్రామ బూత్ కన్వీనర్ హనుమంతు, మామిడికాయల రాజు శేఖర్, మీనిగి వీరన్న అలాగే కార్యకర్తలు దుబ్బన్న రంగన్న, ప్రభాకర్, లక్ష్మన్న, జీవన్, మనోహర్, కిష్ట పారు, అరుణ్, పెద్ద రామలింగప్ప, పూజారి నాగప్ప, మల్లయ్య, ఈరన్న, పప్పు నరసింహులు, జయరాముడు, రాంబాబు, శ్రీనివాసులు, సురేష్, నరసింహులు, పేతురు వెంకటగిరి శాస్త్రి, పురుషోత్తం, ఎస్సీ లింగన్న, చాకలి అనుమన్న తదితరులు పాల్గొన్నారు.

# సూర్య చంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి సజీవమే

**–శాసనసభ్యులు అరికెపూడి గాంధీ.**



**శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ):**తెలుగుజాతి ఇలవేలుపు,మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం,తెలుగునేల ముద్దుబిడ్డ,తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక,విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ,నటరత్న,పద్మ శ్రీ,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ రోడ్ లో పద్మ శ్రీ,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని పూలమాల వేసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు,సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు,ఎన్టీఆర్ 101వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో,విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా,కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. నందమూరి తారకా రామారావు కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు.అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు,పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు,యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ సృష్టించారని,మరణం లేని జననం.తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు,బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని,పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని,ఆస్తి హక్కు కలిపించారని,మహిళలకు రిజర్వేషన్,మహిళ సాధికారికతకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు,శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమం పరిచయం చేసిన నాయకుడు ఎన్టీఆర్ - మాజీ మేయర్ కోనేరు శ్రీధర్





**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు.హాజరైన టిడిపి పార్లమెంట్ శ్రేణులు నివాళులర్పించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొనేరు శ్రీధర్ మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ స్థాపించి..ముఖ్యమంత్రి గా అన్న నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ




వ్యాప్తంగా దశదిశాల వ్యాప్తి చేయటమే కాకుండా, రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు పరిచయం చేశాడని మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. గురునానక్ కాలనీలో కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా కోనేరు శ్రీధర్, బొప్పన భవకుమార్, నరసింహాచౌదరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు మధ్య కోనేరు శ్రీధర్ కేక్ కట్ చేశారు. అనంతరం కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ కృష్ణజిల్లా వాడైన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా విజయవాడను ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు. కృష్ణనది పై వారధి వంతెన, విజయవాడ కొత్త బస్టాండ్ నిర్మించటంతోపాటు హెల్త్ యూనివర్శిటీ వచ్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అన్న ఎన్టీఆర్ తన ప్రభుత్వంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు.. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించటంతో పాటు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. ఢిల్లీలో తెలుగు వాడికి ఆత్మగౌరవం తెలియజేయటంతోపాటు, కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతోనే తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని చెప్పుకొచ్చారు. అనంతరం బొప్పన భవకుమార్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు అందించి రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి గొప్ప పథకాలు ప్రజలకు చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఇక సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ సంక్షేమం అంటే ఎన్టీఆర్, ఎన్టీఆర్ అంటే సంక్షేమం అన్న విధంగా పరిపాలన చేసిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. టిడిపి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే ఆలోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెరుపోగు వెంకటేశ్వర్లు, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు మాదిగాని గురునాథం, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, తెలుగు మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, నరసింహా చౌదరి, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, ఎరుబోతు రమణారావు, కోణిజేటి రమేష్, పి.వి.కాంతారావు, పాలడుగు దుర్గా ప్రసాద్ ( ముద్దుల కృష్ణయ్య), పితా బుజ్జి, బబ్బూరి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా పచ్చని చెట్టును నరికిన ప్రబుద్ధుడు





పచ్చగా ఉన్న చెట్టు



నరికి చెత్తకుప్పలో

**జగద్గిరిగుట్ట మే 28 (వార్తాప్రభ)** :పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అన్న నానుడి నేడు ఒక కలగానే మిగిలిపోతుంది. ఒకవైపు చెట్లని పెంచండి ప్రకృతిని కాపాడండి అని ప్రభుత్వం రోజురోజుకి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా కొంతమంది ప్రబుద్ధులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా పచ్చని చెట్లను నరుకుతూ ప్రకృతి పాలిట యమపాషాలుగా మారుతున్నారు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 8 బ్లాక్ ముందర ఖాళీ స్థలంలో తమ వంతుగా ప్రకృతిని కాపాడే క్రమంలో చిన్నచిన్న చెట్లను నాటారు ఆ కాలనీవాసులు. ఆ చెట్లు కాస్త రోజురోజు పెరిగి పెద్దవిగా అవుతూ ఉంటే వాడిని చూసుకుంటూ మురిసిపోతున్నారు వారు. కానీ అంతలోనే మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో అక్కడికి ప్రవేశించాడు. వాటి పాలిట కాలయముడిలా అదే బ్లాక్ ముందర నివాసముండే బీహార్ కి చెందిన అదేస్ అనే వ్యక్తి పదునైన కత్తి తీసుకొని ఎంచక్కా అక్కడున్న మేడి చెట్టును కాస్త చక చకా నరికి పక్కనున్న చెత్త కుప్పలో పారవేశాడు ఆ ప్రబుద్ధుడు అంతటితో ఆగకుండా తన ఇల్లు కూలిపోతుందని పక్కనే ఉన్న వేరొక రావి చెట్టు ను కూడా నరుకుతానని బహిరంగంగా కత్తి తీసుకొని బయలుదేరాడు అక్కడున్న కాలనీవాసులు అడ్డుకొని ఆ చెట్టుని నరకకుండా కాపాడారు. ఏదేమైనా తమ అనుమతి లేకుండా పచ్చని చెట్టును నరికిన ఆ ప్రబుద్ధుడికి శిక్ష పడాలని కాలినివాసులు ఫారెస్ట్ అధికారులకు మనవి చేస్తున్నారు.

# ఎండిన వృక్షం అధికారు లారా మేలుకుంటే ప్రజలు క్షేమం

**భద్రాద్రి కొత్తగూడెం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎండిన వృక్షం అధికారు లారా మీరు మేలుకుంటే మాకు క్షేమం అంటున్న ప్రజలు సుజాతనగర్ మండల లోని కేశవాపురం బొడ్రాయి సెంటర్ నందు ఎండిన మర్రి వృక్షం



గతంలో గాలి దుమారాలకు రెండుసార్లు విరిగిపడిన సంఘటనలు ఉన్నాయి ఆ సమయంలో వాహనదారులు గాని ప్రజలు గాని ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం నుంచి ప్రజలు ఉపశమనం పొందారు ఈ విషయంపై గ్రామ అధికారులకు ఫిర్యాదు చేశామని ఇంతవరకు ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రమాదం జరిగాక వస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం ప్రజలు నిత్యం అధికారులు ఈ దారి నుండే వెళ్తుంటారు అని పట్టించుకోవట్లేదని అంటున్నారు ఈ చెట్టు ఏ క్షణం లోనైనా కూలి పడే అవకాశం ఉందని నిత్యం వందలాది వాహనాలు ఈ రద్దీగా ఉండే ఏరియాలో వెళ్తూ ఉంటారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

## తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి.. అన్న ఎన్టీఆర్

**నందిగామ నియోజకవర్గంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు**



**నందిగామ,మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు ప్రజల ఆత్మబంధువు అన్న ఎన్టీఆర్ అని పట్టణ పార్టీ నేతలు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్న సేవలను స్మరించుకుందామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ వారి కళ్యాణం మహోత్సవం



**కుత్బుల్లాపూర్ మే 28 (వార్తాప్రభ)** : నర్సాపూర్ నియోజకవర్గం నాసంపల్లి గ్రామంలో ఏక్స్–సర్పంచ్ అల్మాయిపేట్ ఎల్లమయ్య ఏర్పాటు చేసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎక్స్ సర్పంచ్ శామీర్ పేట్ నర్సింగ్ రావు, మునిసిపల్ వైస్ ప్రెసడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు అల్మాయిపేట్ లింగం, మునురాయి మల్లేష్, యాదయ్య, ఉప్పరి బాలకృష్ణ, శామీర్ పేట్ ప్రకాష్, విశ్వేశ్వర్ రావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్. కి ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి,మే28 (వార్తాప్రభ):**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రినందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా వివేకానందనగర్ కాలనీ కామన్ ఆవరణలో వివేకానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% జనంలో రాజకీయ చైతన్యం తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని, సామాన్య ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా మనమందరం పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీలో కూటమి వస్తే ఆయనే స్పీకర్ !?

ఏపీలో ఎవరిది అధికారం అన్నది తెలియడానికి కరెక్ట్ గా మరో ఆరు రోజులు మాత్రమే సమయం ఉంది. ఇంకా చెప్పాలంటే వచ్చే మంగళవారం ఈపాటికి ఎవరిది అధికారం అన్నది తెలిసిపోతుంది. ఇదిలా ఉంటే ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే ఎవరు స్పీకర్ ఎవరు హోం మంత్రి ఇలా చాలా విషయాల మీద విస్తృతంగా చర్చ సాగుతోంది. హోం మినిస్టర్లకు చాలా పేర్లు వినిపించాయి. ఒక స్పీకర్ విషయం తీసుకుంటే ట్రిపుల్ ఆర్ అనబడే రఘురామ క్రిష్ణం రాజు పేరు ఆయన అభిమానులు సోషల్ మీడియా ద్వారా బయటకు తెస్తున్నారు. కానీ చంద్రబాబుకు ఒక లెక్క పక్కాగా ఉంటుంది. ఆయన ఎవరిని ఏ పదవికి ఎంపిక చేసినా వారి టాలెంట్ ని నూరు శాతం చూసి మాత్రమే ఇస్తారు. అలా చూస్తే కనుక బాబు మనసులో ఒకరి పేరు ఉంది అని అంటున్నారు. ఆయన ఎవరో కాదు పయ్యావుల కేశవ్ అని అంటున్నరు. అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన కేశవ్ సీనియర్ మోస్ట్ లీడర్. ఆయన ఎన్టీయార్ హయాం నుంచి టీడీపీలో ఉన్నారు. సీనియర్ నేత అయినా ఇప్పటిదాకా మంత్రి పదవికి నోచుకోలేకపోయారు అన్నది కూడా ఆయన అభిమానులలో ఉంది. అయితే ఈసారి ఆయనకు అత్యున్నత పదవి వరించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంటున్నారు. ఏపీ శాసన సభకు కొత్త స్పీకర్ గా ఆయన పేరుని చంద్రబాబు ఎంపిక చేయవచ్చు అని ప్రచారం సాగుతోంది. శాసనసభ వ్యవహారాలు క్షుణ్ణంగా అవగాహన ఉన్న నేత కావడంతో పాటు డైనమిక్ లీడర్ గా పయ్యావుల కేశవ్ కి పేరు ఉంది. ఆయనను అందుకే విపక్షంలో ఉన్నపుడు చంద్రబాబు పబ్లిక్ అఫైర్స్ కమిటీ చైర్మన్ పదవిని ఇచ్చారు. ఆ విధంగా ఆయనకు సరైన న్యాయం జరిగింది అని చెప్పాలి. ఆ పదవిలో కూడా గత అయిదేళ్ళుగా ఆయన బాగానే రాణించారు. ఇక ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం వస్తే స్పీకర్ పదవికి పయ్యావుల కేశవ్ కంటే మంచి సెలక్షన్ ఉండదని అంటున్నారు. దానికి కారణాలు అనేకం ఉన్నాయని చెబుతున్నారు. ఈసారి అసెంబ్లీలో ఎవరు అధికారంలోకి వచ్చినా బొటాబొటీ మెజారిటీ మాత్రమే వస్తుందని లెక్కలు చెబుతున్నాయి. అంటే విపక్షం కూడా బలంగా ఉంటుందని దాని అర్థం. ఏపీ అసెంబ్లీలో అరవై నుంచి డెబ్బై సీట్లకు తగ్గకుండా విపక్షం ఉన్న వేళ సభను నడపాల్సిన కీలక బాధ్యత స్పీకర్ మీదనే ఉంటుంది. అదే విధంగా సభను ఏ ఇబ్బందులూ లేకుండా నడిపించడం కూడా కత్తి మీద సాము అవుతుంది. ఇక ఏమి చేసినా రూల్స్ ప్రకారంగా ఉండాలి అంటే సభలో జరిగే బిజినెస్ మీద కానీ రూల్స్ మీద కానీ పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ బాగా ఉన్న వారు కాబట్టే పయ్యావుల కేశవ్ పేరుని ప్రస్తావిస్తున్నారు. సభా నిబంధనలను చక్కగా అమలు చేస్తూ హుందాగా వ్యవహరించడం అన్నది కూడా చేయాలంటే సమర్థుడు అయిన వరు ఎంతో ఓపిక సహనం కలిగిన వారు అవసరం. ఈ లక్షణాలు అన్నీ పయ్యావులలో బాగా ఉన్నాయని అంటున్నారు. ఆయనకు ఆవేశం పాళ్ళు తక్కువ. ఆలోచన ఎక్కువ. ఆయన ఏమి చెప్పినా సభలో బాగా చెబుతారు. అంతే కాదు ఆయన సబ్జెక్ట్ మీద మాట్లాడడంలో ఎక్స్ పెర్ట్ గా పేరు గడించారు. ఇక పయ్యావుల కేశవ్ లాంటి వారు స్పీకర్ గా ఉంటే సభను నూరు శాతం కంట్రోల్ చేయగలరు అన్న మాట కూడా ఉంది. ఆయన టీడీపీ సభ్యుడే అయినా కొంత న్యూట్రల్ గా కూడా కనిపిస్తారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుల మీద ఆయన చాలా నిర్మాణాత్మకంగా చేసిన ప్రసంగాలే అందుకు ఉదాహరణ అని అంటున్నారు. మొత్తానికి పయ్యావుల వంటి వారికి ఈ కీలకమైన రాజ్యాంగబద్ధ పదవి నిజంగా అప్పగిస్తే కొత్త శాసనసభలో అర్థవంతమైన చర్చకు ఆస్కారం ఉంటుందని అంతా భావిస్తున్నారు. మరి రేపటి రోజున కూటమి అధికారంలోకి వస్తే చాలా కీలకమైన స్పీకర్ పదవికి పయ్యావుల ఫస్ట్ బెస్ట్ ఛాయిస్ అని అంతా అంటున్నారు. ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.

## శీ కనకదుర్గమ్మ సన్నిధిలో అలరించిన చిన్నారుల నృత్యాలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ వారి సౌజన్యంలో ధర్మపథం – సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా మంగళవారంసాయంత్రం నిర్వహించినకళా ప్రదర్శనలో చిన్నారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యప్రదర్శన : సంజయ్ నాట్య కళాక్షేత్రం కదిరి వారితోభరత నృత్యప్రదర్శన :ఆంధ్ర నృత్యప్రదర్శన లు మూషిక వాహన, ముద్దు గారే యశోద,మహేశ్వరి మహంకాళి, మహాగణపతి,అ బాల గోపాల, స్వాగతం కృష్ణా, నృత్యాలు ఎంతగానో అలరించాయి.

## వల్లపు నారాయణను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూరు మే 28(వార్తా ప్రభ)** స్థానిక మండలం హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ఉపసర్పంచ్ వల్లపు నారాయణ భార్య వల్లపు కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కమలమ్మ మరణం చాలా బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణ కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నటునిగా కళామతల్లి కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలకు దివంగత ఎన్టీఆర్ చేసిన సేవలు అనితరసాధ్యం

- రాష్ట్రంలో రానున్నది ఎన్టీఆర్ చేతులు మీదుగా ఆవిర్భవించిన తెదేపా రామరాజ్యమె
- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గం 48 వ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ ఆధ్వర్యంలోజయంతి నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. తొలుతఎన్టీఆర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెస్ బేగ్ మాట్లాడుతూ నటులు ఎంతమంది ఉన్నా తన నటనతో అసాధారణమైన అభిమానాన్ని సంపాదించుకొని నటన ద్వారా తనను దేవుడిగా కొలిచిన ప్రజల రుణం తీర్చుకోవాలని తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి సామాన్యులను సైతం నాయకులుగా తీర్చిదిద్ది అందలం ఎక్కించిన ఘనత నందమూరి తారక రామారావు దన్నారు. ఎన్డీఏ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, కేశినేని చిన్ని పార్లమెంట్ సభ్యుడిగా, సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులుగా గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో రానున్నది రామరాజ్యమే అన్నారు. మళ్లీ ఆనాటి తారక రామారావు రామరాజ్య పరిపాలన తేవడం తథ్యమని అన్నారు. తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను ప్రజా ప్రతినిధులుగా చేసి వెనకబడిన వర్గాల నుండి నాయకత్వపటిమను వెలికి తీసింది ఆనాడు ఎన్టీఆర్ , నేడు చంద్రబాబు అన్నారు.తెలుగు యువత తరపునతలపెట్టిన ప్రతి కార్యక్రమానికివారి యొక్క సహాయ సహకార అందిస్తున్నందుకుగానురాష్ట్ర నాయకులు ఎంఎస్ బేగ్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారేపల్లి రాధాకృష్ణ, దనేకుల సుబ్బయ్య,ఈది నాగేశ్వరరావు, పోతిన పరుశురాం, సందక సురేష్, దేవరకొండ చక్రవర్తి, తెలుగు యువత నాయకులు పైలా సతీష్ మైలపల్లి రాజు కుప్పిలి నాగబాబు, బ్రహ్మారెడ్డి, బంక సురేష్, మక్కెన భాస్కర్, పోతిన కొండ దాడి మురళి, రాళ్లపూడి గౌరీ శంకర్,వాంద్రశీపవన్ సాయి, మైలపల్లి అప్పన్న, గౌరీ, మరియు డివిజన్ సీనియర్ నాయకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అన్నకి ఘన నివాళులర్పించారు.

## పేద బడుగు వర్గాల ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్

### 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు కొనియాడారు. మంగళవారం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాదరబోయిన ఏడుకొండలు మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు,గుడ్డ,నీడ కల్పించాలనే గొప్ప ఆశయాలతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. ఆయన బాటలోనే నారా చంద్రబాబు నాయుడు పయనిస్తున్నారని, అనేక ప్రజాహిత కార్యక్రమాలను చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అమలు చేశారని అన్నారు. జూన్ 4 నాటి ఎన్నికల ఫలితాల్లో చంద్రబాబు అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. 48 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల సారాధ్యంలో నేడు ఎన్టీఆర్ 101వ జయంతిని 48వ డివిజన్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేద ప్రజల గుండెచప్పుడుగా స్వర్గీయ ఎన్టీ రామారావు నిలిచిపోయారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం పెట్టే అన్న క్యాంటీన్లు, పేద మహిళల పెళ్ళికానుక పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. జూన్ 4 నాటి ఫలితాల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం నాయకులు గణపా రాము మాట్లాడుతూ ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు కూడా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర నాయకులు మైలవరపు వీరబాబు, డివిజన్ నాయకులు బోయళ్ల కృష్ణ, మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్, చొక్కర అప్పారావు ,ఉప్పాడి రాము, అడ్డూరి శంకర్, ఎస్.కె సుభాని, నెర్జీ పోలయ్య ,ఎస్.కె నూర్మి ,రాయన రాజా , పేరా బత్తుల వీర కుమార్, బొంత సీత, లింగం వాణి , ఇలిపిళ్ల లక్ష్మి, దాసరి నాగమణి ,వీర్ల రమణమ్మ, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో ఘనంగా దివంగత విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు 101 వ,జయంతి వేడుకలు 42 వ,డివిజనులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాడి గొప్పతనాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్ పాలనలో ఆనాడు రాష్ట్రంలో రామరాజ్య పాలన సాగిందని,ఆయన పరి పాలన రాష్ట్రంలో రాజకీయ నాయకులకు మార్గదర్శకమని పలువురు వక్తలు ఎన్టీఆర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్ యూనిట్ ఇన్చార్జిలు హనుమంతరావు, కోడెబోయిన స్రవంతి, మరియు ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు మహిళా నాయకురాలు మొవ్వ విజయ, .మొవ్వ శ్యామ్, జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు రెహమాన్, డివిజన్ కమిటీ సభ్యులు వెంకట్రావు ,కేశన రమేష్, శివ, నాంపల్లి కోటి, సోను, శ్రీకాంత్, తెలుగుదేశ పార్టీ 42వ డివిజన్ సీనియర్ నాయకులు దివాకర్ ,రవి ముదిరాజ్ , సల్మాన్, కరుణాకర్, సుశీల సాయిరాం, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అవరోధాలను అదిగమిస్తే మంచి అవకాశాలు

### ఫైన్ ల్యాబ్స్ సేల్స్ మేనేజర్ పి నరేష్



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మార్కెటింగ్లో ఎదురయ్యే అవరోధాలను అదిగమిస్తే మంచి అవకాశాలను పొందవచ్చని ఫైన్ ల్యాబ్స్ సేల్స్ మేనేజర్ పీ నరేష్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మార్కెటింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని “”మార్కెటింగ్ అవకాశాలు %–% అవరోధాలు’ అంశంపై”” సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ నరేష్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా మార్కెటింగ్ ఆ సంస్థల విజయావకాశాలను ప్రభావితం చేస్తాయన్నారు. మార్కెటింగ్లో రాణిస్తే ఆ సంస్థ అద్భుతమైన విజయాలను దానితో పాటుగా ఆర్థికశక్తిని పెంచుకోవటానికి అవకాశాలు ఉంటాయన్నారు. అయితే మార్కెటింగ్లో చాలా అవకాశాలతో పాటుగా అవరోధాలు సైతం ఎదురవుతాయన్నారు. విద్యార్థులు అవరోధాలను అధ్యయనం చేసినప్పుడు సమస్యలు వాటి పరిష్కారాలు తెలుసుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఏ రంగంలోనైనా అవగాహన, అధ్యయనం లేకుండా మార్కెటింగ్ అంశంలో రాణించటానికి అవకాశముండదన్నారు. కాబట్టి విద్యార్థులు ఆ దిశగా తమ దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో చోటు చేసుకున్న అంశాలను తెలుసుకోవటానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పీజీ డైరెక్టర్ ఎస్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 55 వ,డివిజనులో ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాల వారి ఆత్మగౌవం అనే పదాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పినతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,విశ్వవిఖ్యాత నట సార్వబౌమ,నతరత్న నందమూరి తారక రామారావు 101వ జయంతోత్సవ వేడుకలు 55 వ,డివిజనులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ తెదేపా నాయకులు మొహమ్మద్ పాతావుల్లాహ్ సూచనల మేరకు ఖిద్మాత్ ఘర్ మొహమ్మద్ పాతావుల్లాహ్ కార్యాలయంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నటుడు గా,రాజకీయ నాయకులు గా ప్రపంచ వ్యాప్తంగా ఓ చరిత్ర సృష్టించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రాష్ట్రానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపా అధ్యక్షురాలు షేక్ ఆషా ,55వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ ఉపా అధ్యక్షులు మొహమ్మద్ తమీం అన్సర్,రియాజ్, దావూద్,మల్లేశ్వరి, శంకర్, షబ్బీర్, గౌస్, షేక్ ఫెరోజ్, గుండి రాజ్ కుమార్, నవీన్, ఖాసీం, దుర్గారావు,. పింకీ,ధన,హసీనా,ఇమ్రాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఆంధ్రుల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ సేవలు ఆదర్శనీయం

### విజయవాడ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రుల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు ఆదర్శనీయమని విజయవాడ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ 37 వ డివిజన్ కమిటీ సభ్యులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు పిల్ల సుదర్శన్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రమణయ్య కూల్ డ్రింక్ షాప్ సెంటర్లో నిర్వహించారు. తొలుత దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ స్వీట్లు పంపిణీ తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథులుగా వాణిజ్యభాగం అధ్యక్షులు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాజు సోలంకి, శ్రీరామ్ వెంకట సుబ్బారావు , తెలుగుదేశం పార్టీ నాయకులు అమరా మురళి, ప్రధాన కార్యదర్శి అల్లాడ మురళి, బూతు అధ్యక్షు లు పుప్పాల రమణ, అడ్డూరి లక్ష్మణ,బిసి నాయకురాలు,మహిళా అధ్యక్షురాలు మెండిజ్యోతి , మువ్వల జయరాం, అడ్డూరి లక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## 46 వ,డివిజనులో యుగపురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు,యుగపురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్బంగా 46వ డివిజన్ లొ తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర బి సి నాయకులు గుర్రం కొండా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత 46వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆఫీస్లో నందమూరి తారక రామారావు ఫోటో కి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లొ 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్,విజయవాడ పార్లమెంట్ నాయకులు ఖాజా రహమతుల్లా ,సిటీ బి సి నాయకులు యనిగళ్ల అమర్ బాబు,క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ ,బీజేపీ నాయకులు ఆవ్వారు బుల్లాబ్బాయి ,ఎస్ సి నాయకులు పల్లిపొగు ప్రసాద్ ,గుర్రం ప్రసాద్ , భువన , రాయుడు,లోకేష్ వెంకన్న ,జి రాజు,సురేష్, మహేంద్ర,గంగాధర్ తదితరులు పాలుగోన్నారు.

## ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు లూటీ చేసిన దొంగలు

### 10తులాల బంగారం, వెండి, నగదు అపహరణ




**జవహర్ నగర్,మే,28:( వార్తా ప్రభ)**ఊరేళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగిలిపల్లి రవీందర్ (42) జి హెచ్ ఏం సి కాంట్రాక్ట్ ఉద్యోగి, సాయి సిద్ధార్థనగర్, దమ్మాయిగూడ లో నివాసం ఉంటున్నారు. రవీందర్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మధ్యాహ్నం సిద్దిపేటలో ఓ కార్యక్రమానికి హాజరై మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు లాకెట్, గొలుసు, నెక్లెస్, కంకణాలు, వజ్రాల హారం, మొత్తం 10 తులాల బంగారం, వెండి వస్తువులు, నగదును ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# త్వరలో రాష్ట్రానికి పూర్వ వైభవం

## ఘనంగా నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు





**కలువాయి, మే28 (వార్తప్రభ)** నెల్లూరు జిల్లా కలువాయి మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మంగళవారం కలువాయి టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి బుజ్జి రెడ్డి , కిషోర్ రెడ్డి , విజయ్ భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి , పీర్ల సోమయ్య , మల్లికార్జున యాదవ్ , పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఎనిమిదిన్నర ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్.సినీ, రాజకీయ విశ్వరూపంగా తెలుగు ప్రజల మదిలో చిరస్మరణీయంగానిలిచిపోయారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యానికి, ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక. ప్రజాభిమానమే ఊపిరిగా శ్వాసించి, ధ్యాసించి అమరుడైన ఎన్టీఆర్కు ఘన నివాళులు అర్పించడం మన బాధ్యత అన్నారు. అలాగే 14 ఏళ్ళు సీఎంగా చంద్రబాబు నాయుడు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలన అంతానికి రోజులు దగ్గర పడ్డాయని .మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ని అఖండ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపి, వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి తోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# పుస్తకాలు చదివితే విజ్ఞానంతో పాటు కంటికి మంచి వ్యాయామం

- కంటి వైద్యనిపుణురాలు డా.ఇండ్ల స్వప్న



**విజయవాడ, మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక బందర్ రోడ్, గవర్నర్ పేట నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా మంగళవారం స్వప్న నేత్ర వైద్య శాల కంటి వైద్య నిపుణులు డా.ఇండ్ల స్వప్న కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి తీసుకోవలసిన జాగ్రతలు మరియు అతిగా మొబైల్ ఫోన్ వాడటం వలన కంటికి జరిగే అనర్ధాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా క్రమబద్ధమైన జీవన విధానం ఆరోగ్యకరమైన ఆహారం మరియు కంటి చూపుకు సంబంధించిన క్రమ శిక్షణ మొదలగు అంశాలును వివరించారు.వేసవి సెలవుల్లో అదేపనిగా టీవీ, మొబైల్ చూడకుండా ఆరుబయట మైదానంలో ఆటలు ఆడటం, ఇంట్లో చేయగలిగే ఆర్ట్స్, క్రాఫ్ట్స్ చెస్ మొదలగు ఆటలు ఆడటం మంచిది అన్నారు. పుస్తకాలు చదివితే విజ్ఞానం తో పాటు కంటికి మంచి వ్యాయామం అవుతుంది అని తెలిపారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డా.స్వప్న సమాధానాలు సులభంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు , పాఠకులు గ్రంథాలయ అధికారిణి కె రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# గంగవరపు మురళీమోహన్(మురళి) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ తెదేపా నాయకులు గంగవరపు మురళి ఆధ్వర్యంలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెదేపా స్థాపించి కేవలం 9 నెలల్లోనే ముఖ్యమంత్రి పదవిని దక్కించుకుని రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం పొందిన ఆయన పేద ప్రజలకోసం ఎంతో పాటుపడిన సంఘటనలు పలువురు వక్తలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిమిమల్లేశ్వరరావు, రమేష్, కొండయ్య , శేఖరు, వెంకటేశులు, నాగుల్ మీరా, వీరారెడ్డి, మోహన్, మాలాద్రి , సురేష్, చక్రవర్తి, ఆత్మరామ్,తదితరులు ఎన్టీఆర్ కి నివాళులు అర్పించారు.

# 2 రోజులుగా వృధా పోతున్న తాగునీరు

## పట్టించుకోని జలమండలి అధికారులు



**కూకట్ పల్లి, మే 28 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో గత రెండు రోజులుగా మంచినీరు పైప్ లైన్ లీక్ అవుతూ నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భాష్యం స్కూల్ నుండి చిత్తరమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి కావడం నిత్యం పలు వాహనాలు రహదారి గుండా ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. ఇప్పటికే జలమండలి అధికారులకు తమ సమస్య పైన దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇలా మంచి నీరు వృధా కావడం వల్ల ఎందరికో ఉపయోగపడాల్సిన నీరు మురికి నీటిలో కలిసిపోతుందని దీనివల్ల ఎంతో నష్టం కలుగుతుందని అసహనం వ్యక్తం చేశారు.

# పంచాయతీ తీర్మానం లేకుండా నిధులు డ్రా

- కార్యదర్శి పై ఆగ్రహించిన గ్రామస్తులు,ఉప సర్పంచి,వార్డు మెంబర్లు





**చేజర్ల మే 28 (వార్తాప్రభ)** మండలంలోని తిమ్మాయిపాలెం పంచాయతీలోని మజరా ఉలవపల్లి గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకములకు భిన్నముగా గ్రామపంచాయతీ గ్రామ కార్యదర్శి 6 లక్షల ఏడు వేల 690 రూపాయలు గ్రామ సర్పంచ్ తో కలిసి నిధులు దుర్వినియోగం చేశారని గ్రామ సర్పంచ్ పై ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు డిపిఓకి గతంలో ఫిర్యాదు చేయడం జరిగినది.దీనిపై డిపిఓ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఏప్రిల్ ఒకటి 2024 తేదీన షోకాజ్ నోటీసు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచికి అందజేయడం జరిగినది. అయితే డివిజనల్ పంచాయతీ అధికారి నెల్లూరు వారి విచారణ నివేదిక ఆ 111/2023-ఎ తేది 20.03.2004. ఈ మూడో చూచిక ద్వారా సదరు విషయమై విచారణగా గావించి సమర్పించిన నివేదికను పరిశీలించిన మీదట 01.04.2021 నుండి 26.07.2023 వరకు గ్రామపంచాయతీ సాధారణ నిధులనుండి 4 లక్షల 25వఘల 785 రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 1,81,905 రూపాయలు మొత్తం 6,07,690 రూపాయలు నిధులు డ్రా చేసి ఏ విధమైన అవసరమైన ఉత్తర్వులు ఓచర్లు ఎస్ ఎం.ఆర్ ఫారములు స్టాక్ రిజిస్టర్లు చెల్లింపులకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం ఆమోదం ఖర్చులు చెల్లింపులకు సంబంధించి నిబంధనలు పాటించకుండా నిధులు డ్రా చేసి ఉన్నారని మరియు సదరు పంచాయతీ కార్యదర్శి నలగట్ల చంద్రమౌళి తిమ్మాయిపాలెం చేర్యాల మండలం వారు గ్రామపంచాయతీ పరిపాలనలో పై విధమైన తప్పిదములు చేయుట ద్వారా పంచాయతీ కార్యదర్శిగా నిబంధనల ప్రకారం తన విధులు నిర్వర్తించుటలో విఫలమైనారని భావించి సంజయ్షి కోరుతూ సోకాజు నోటీసు జారీ చేయొచ్చు ఈ నోటీసు అందిన ఏడు రోజులలోగా తగు ఆధారాలతో వారి యొక్క లిఖితపూర్వకమైన సంజాయిషీని సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించడమైనది.ఇదిలా ఉంటే దీనికి సంబంధించి మంగళవారం ఉలవపల్లి గ్రామంలో పంచాయతీ తీర్మానం పెట్టుటకు పంచాయతీ సభను నిర్వహించారు ఈ సభలో గ్రామస్తులు ఉపసర్పంచి వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి పై విరుచుకుపడ్డారు ఉపసర్పంచి వార్డు మెంబర్లు లేకుండా వారి సంతకాలు లేకుండా పెద్ద మొత్తంలో నిధులు డ్రా చేసి దుర్వినియోగం చేశారని డ్రా చేసిన నిధులకు సంబంధించిన ఏమైనా పనులు చేసి ఉంటే లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని అలా కాని పక్షంలో మీపై చట్టరీత్యా కేసులు పెడతామని పేర్కొన్నారు. పంచాయతీ తీర్మానం జరగకుండా పంచాయతీ కార్యదర్శి వెనుతిరుగు వెళ్లడం జరిగినది. పంచాయతీ కార్యదర్శి వివరణ అడగగా గతంలో పైన తెలిపిన విధంగా నిధులు డ్రా చేసింది వాస్తవమేనని ఇదంతా విచారణ జరుగుతుందని వివరణ ఇచ్చారు.

# కృష్ణా యూనియన్ మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా దివంగత నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు

- సహకార రంగంలో మ్యాక్స్ చట్టం రూపశిల్పి, సహకార సంఘాల స్ఫూర్తిదాత ఎన్టీఆర్
- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో గల ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ మ్యాక్స్ చట్ట రూపకర్త, సహకార రంగ స్పూర్తి ప్రదాత, సహకార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అని, ఆయన అవలంబించిన విధానములు మరియు సహకార రంగము బలోపేతానికి ఆయన చేసిన కృషి ఫలితమే జిల్లా లో సహకార వ్యవస్థ భారతదేశంలోనే అత్యుత్తమమైనదిగా, ఆదర్శవంతంగా పనిచేస్తోందన్నారు. మ్యాక్స్ చట్టము ద్వారా రైతులకు స్వయం ప్రతిపత్తి కలిపించి వారి ఉత్పాదనలకు వారే ధర నిర్ణయించుకోవాలి అనే ఎన్.టి.ఆర్ ఆశయాలు మరియు ఆలోచనలను తు.చా. తప్పకుండా పాటిస్తూ, దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధరను చెలిస్తున్న సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని చైర్మన్ ఈ సందర్భముగా తెలిపారు. అంతే కాకుండా పాడి రైతులకు క్రమం తప్పకుండా ధర వత్యాసము చెల్లించుట, మరియు వివిధ పాడి రైతు మరియు పశు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక స్వాలంబనకు మరియు అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీమతి యెర్నేని సీతాదేవి ని కోల్పోవడం దురదృష్టకరం అని, ఆమె మృతి యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి, మరి ముఖ్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ కు తీరని లోటు అని అన్నారు. సీతాదేవి మృతి కి కృష్ణా మిల్క్ యూనియన్ తరపున వారి కుటుంబమునకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము అని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితిబోర్డు డైరెక్టర్స ఉయ్యూరు అంజి రెడ్డి , పలగాని కొండలరావు, నెలకుదిటి నాగేశ్వరరావు, ట్రస్ట్ డైరెక్టర్ కోకా వెంకటేశ్వరరావు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45 వ,డివిజనులో మంగళవారం నతరత్న ఎన్టీఆర్ 101 వ,జయంతి సందర్భంగా మహిళలకు తెదేపా మహిళా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు.బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా ల ఆదేశాల మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రుల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు కి ఘన నివాళులు అర్పించారు.45 డివిజన్ ఎన్నికల కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జి సుబ్బా రెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు మురళి , రాష్ట్ర మహిళా నాయకురాలు తుపాకుల రమణమ్మ , డివిజన్ సెక్రటరీ షేక్ సుభాని, అబ్రహం , అనిల్ , గలీషా, శేఖర్ , నరసింహారావు , లతీఫ్ , సైదులు బాబాయ్, ఈది పార్వతి , శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,బీజేపీ పార్టీ మహిళా నాయకులు, అభిమానులు అందరు పాల్గొని అన్న నందమూరి తారకరామారావు కి ఘన నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంచటం జరిగింది. మహిళా కార్యకర్తలకి చీరలు పంపిణి కార్యక్రమాన్ని చేయటం జరిగింది.




# తెదేపా నాయకులు మాగం ఆత్మారామ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఊర్మిళ నగర్ లో పార్క్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మాగం ఆత్మారాము ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మారావ్ మాట్లాడుతూ...నటనా రంగంలో ఎదురులేని నటుని గా....రాజకీయ రంగంలో తిరుగులేని నాయకునిగా ఎన్టీఆర్ తనదైన ముద్ర వేసుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొణిక కొండయ్య, మోరబోయిన రాంబాబు, మల్లె బోయిన కొండలరావు, బొప్పరాజు చెన్నయ్య, తెల్లగడ్డల దుర్గారావు, రాయల శ్రీను, మోడీ వెంకట్ రాజు, బత్తుల వెంకటేశ్వర్లు, పూజల శ్రీనివాస్, ఈశ్వరమ్మ, తాటి శ్రీకాంత్, గుమ్మ బాలు, శాలీల పాపారావు, యువరాజు, బజారు శ్రీను, సందక వెంకట్రావు ,వేల్పుల నరసింహారావు,కాకర్ల కోటి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ, దివంగత నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు... కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్. ఎస్ బేగ్ మట్లాడుతూ... పేదల కష్టాలను చూసి కలత చెంది ఆనాడు అన్న ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టిని స్థాపించి కేవలం 9 నెలలోనే అధికారంలోకి తీసుకువచ్చారని కొనియాడారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోనే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలో రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలన చూసి పశ్చిమ నియోజకవర్గంలోని మైనార్టీస్ కూడా ఎన్డీయే కుటమికే ఓటు వేశారని అన్నారు. రాష్ట్రంలోనే కాదు కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని లక్ష మెజారిటీతో గెలవబోతున్నారని అలాగే పశ్చిమ నియోజకవర్గం లో కూడా సుజనా చౌదరి 15000 మెజార్టీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. జూన్ 4 న కౌంటింగ్ రోజు కూటమి విజయం ఖాయం కాబోతుందన్నారు. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయనున్నారని ప్రధాని మోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సహనశీలి మాజీ మంత్రి సీతాదేవి మరణం బాధాకరం ఎన్డీఏ అభ్యర్థి కామినేని.



**కలిదిండి మే 28 (వార్తా ప్రభ)** ఈ రోజు కైకలూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కీ"శే" శ్రీమతి యెరేన్ని సీతాదేవి భౌతిక కాయనికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ,మంచికి మారుపేరు,సహనశీలి, మానవత్వం,పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన శ్రీమతి యేర్నేని సీతాదేవి (మాజీ మంత్రివర్యులు) మరణం చాలా బాధాకరమని వారిపవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రాసాక్షర గేయం




ప్రొద్దున్నే లేవాలి
శ్రద్ధగా చదవాలి
హద్దులోన ఉంటూ
బుద్ధిగా బ్రతకాలి
శుద్ధిగా ఉండాలి
ముద్దబంతి కావాలి
ముద్దులొలుకు రీతిని
సుద్దులను చెప్పాలి
పెద్దల మాట వినాలి
అద్దమై నిలవాలి
వృద్ధులను గౌరవించి
వృద్ధిలోకి రావాలి
ఎద్దులా సాగాలి
గ్రద్దలా ఎగరాలి
గద్దింపుకు లోబడి
దిద్దుబాటు జరగాలి

**-గద్వాల సోమన్న**
,9966414580

# గుండెపోటుతో మరణించిన మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీమతి యెర్నేని సీతాదేవి కి శ్రద్ధాంజలి.

## అసాధారణ చరిత్ర



మన గుడివాడ ప్రాంతం నుంచి రాజకీయంగా ఎదిగిన మహిళలు వేళ్ళమీద లెక్కించవచ్చు. వారిలో రాష్ట్ర కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మహిళామణి శ్రీమతి యెర్నేని సీతాదేవి. ఆమె నిన్న ,2024, మే 27 ఉదయం హైదరాబాద్ లో హృద్రోగంతో మరణించిన వార్త



విని కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండిపోయాను. ఎందుకంటే ఇప్పుడు ఆమె చరిత్ర ఎవరికి కావాలి... అనిపించింది. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన సందర్భంలో గ్రామ గ్రామాన చైతన్యం పెల్లుబికిన చరిత్ర మరువలేనిది. ఆయనకు కృష్ణాజిల్లాలో అండగా నిలిచిన స్థితిమంతుల్లో ముదినేపల్లి ప్రాంతానికి చెందిన యెర్నేని ఉమా ప్రసాద్, లక్ష్మణ ప్రసాద్ వారి కుటుంబం చెప్పుకోదగింది. 1983లో తొలిసారి ఎన్టీఆర్ ఊహించని మెజారిటీ తో ముఖ్యమంత్రి అయ్యారు. కానీ నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో పదవీచ్యుతుడై ప్రజా వెల్లువ అండతో మళ్ళీ పీఠం ఎక్కారు. ఆ రోజుల్లో మహానాడు నిర్వహణ ఓ పెద్ద చరిత్ర. అందులో యెర్నేని ఉమా ప్రసాద్ పాత్ర ఆహారం విషయంలో ప్రత్యేకమైనది. తన ప్రజా బలాన్ని నిరూపించుకోవడానికి ఎన్టీఆర్ 6 వ శాసనసభను రద్దు చేశారు. 1985 లో 7వ శాసనసభ ఎన్నికలు జరిగాయి. మళ్ళీ ఎన్టీఆర్ గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి ఎన్నికల్లో ముదినేపల్లి ఒక నియోజకవర్గంగా ఉండేది. గుడ్లవల్లేరు, నందివాడ మండలాలు ముదినేపల్లి నియోజకవర్గంలో కలిసి ఉండేవి. పిన్నమనేని కోటేశ్వరరావు కృష్ణా జిల్లాలోనే తిరుగులేని నాయకుడిగా ఉన్నారు. ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్ గా సుప్రసిద్ధులు. ఆయన ముదినేపల్లి శాసనసభా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 1983లో పోటీ చేశారు. యెర్నేని సీతాదేవి ఆయనపై తెలుగుదేశం అభ్యర్థిగా పోటి పడడం ఓ మరుపురాని చరిత్ర. రాజకీయ గండరగండుడైన పిన్నమనేని ముందు ఈ అబల నిలబడుతుందా అని రాష్ట్రమంతా ఉత్కంఠంగా ఎదురుచూసింది. కానీ యెర్నేని సీతాదేవి విద్యావంతురాలు. ఆమె చురుకైన వ్యవహారశైలి, ఆకర్షణీయ రూపం, కుటుంబ చరిత్ర, ఉమా ప్రసాద్, గుడ్లవల్లేరు పెద్దలు తదితర నేతల అహోరాత్రులు పరిశ్రమ, తెలుగుదేశం ముదినేపల్లి సీటు గెలుచుకుని పిన్నమనేని కోటేశ్వరరావు వంటి జయింట్ లీడర్ ను ఓడించిన వీరవనితగా ఎన్టీఆర్ దృష్టిలో గొప్ప స్థానంలో నిలిచింది శ్రీమతి యెర్నేని సీతాదేవి. ఆనాడు రేణుకా చౌదరి, నన్నపనేని రాజకుమారి, యెర్నేని సీతాదేవి, ప్రతిభా భారతి వంటి మహిళలు తెలుగుదేశం ప్రతినిధులుగా గొప్ప వెలుగు వెలిగారు. 1985లో మరో జెయింట్ లీడర్ కోనేరు రంగారావు పై సీతాదేవి గెలిచింది. ఈమె ఘనవిజయంతో పాటు విద్యావంతురాలు కావడంతో ఏకంగా ఆమెకు విద్యాశాఖామంత్రి పదవి వరించటం ఎవ్వరూ ఊహించలేని ఆనందం. అప్పుడు తెలంగాణాతో కూడిన ఉమ్మడి రాష్ట్రం కావడంతో యెర్నేని సీతాదేవి తన పరిధిలో విస్తృతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకుంది. గుడ్లవల్లేరు డిగ్రీ కళాశాలలో బి.ఎ. రెండో సంవత్సరం చదువుతూ నేను జర్నలిస్టుగా తొలి అడుగు వేసింది ప్రసిద్ధ దినపత్రిక ఆంధ్రపత్రికలో. గుడ్లవల్లేరు కేంద్రంగా నా రిపోర్టింగ్ సాగడంతో విద్యాశాఖ మంత్రిగా సీతాదేవి గారిని తరుచూ కలిసే అవకాశం ఉండేది. నేను కలిసిన మొదటి మంత్రి, నేత కూడా సీతాదేవే. పైగా ఆమె స్వగృహం గుడివాడ రాజేంద్రనగర్ 3 వ లైన్లో ఉండటంతో స్థానికంగా ఆమె అందుబాటులో ఉండేవారు. నందివాడకు చెందిన పల్లపోతు కృష్ణ ఆమె సహాయకుడిగా పార్టీకి నిబద్ధతతో పనిచేసేవారు. సీతాదేవి గారి ఇంట్లోనే నా బాల్య మిత్రుడు, గర్ల్స్ హైస్కూల్ హెచ్ ఎం యూనిస్ గారి కుమారుడు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన యలమంచిలి మల్లిఖార్జునరావు ఉండటంతో ఇంకా చనువుగా వెళ్ళి కలిసే అవకాశం కలిగేది. ఇలా ఐదు సంవత్సరాల పైగా తనను వెన్నంటి నిలిచిన పల్లపోతు కృష్ణను ఆమె ఎన్నడూ మరువలేదు. ఇటీవల వెలిగండ్ల రాము ఎన్నికల ప్రచారానికి నందివాడ వెళ్ళినప్పుడు దివంగత కృష్ణ ఇంటికి కుమారులిద్దరితో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి వచ్చారు యెర్నేని సీతాదేవి. సీతాదేవి భర్త యెర్నేని నాగేంద్రనాథ్ రైతు నాయకులు. ఆమెకు స్వయంగా బావ కూడా. అలాగే ఆమె పెద్ద బావ యెర్నేని రాజా రామచందర్ కైకలూరు ఎమ్మెల్యేగా పనిచేసారు. వీరి దాయాదులైన ప్రిన్సిపాల్ డాక్టర్ యెర్నేని వెంకటేశ్వరరావు గారు నాకు గాడ్ ఫాదర్ కావడంతో వీరి కుటుంబ చరిత్ర ముఖ్యంగా 120 సంవత్సరాల క్రితం కమ్మ సంఘం స్థాపించిన వీరి మామయ్య యెర్నేని నాగేశ్వరరావు గారి మొదలు వీరి కుటుంబ చరిత్రను "వెలుగు రేఖ" పేరుతో నేను రచించాను. ఆ పుస్తక ఆవిష్కరణ సభ కలిదిండి మండలం కొండూరు వీరి స్వగ్రామంలో జరిగింది. ఆ సభా నిర్వహణ కూడా నాదే. అతిరథ మహారథులు ఎందరో పాల్గన్న పెద్ద సభ అది. యెర్నేని రాజా రామచందర్ తన స్వగృహాన్ని మొత్తం వృద్ధాశ్రమానికి దానంగా ఇచ్చిన త్యాగసభ కూడా. 1993 లో ఆమెను గుడివాడ టివి ఎస్ మోటార్ సైకిల్ షోరూంలో అధిపతి వేణుగోపాల్ గారి స్నేహంలో అప్పుడు నూతనంగా విడుదలైన టివి ఎస్ ఎక్సెల్ 100 బండిని ఆనాటి డిఎస్పీ శివశంకర రెడ్డి తో కలిసి నా సారథ్యంలో సేల్స్ ప్రమోట్ ఈవెంట్ చేశాం. ఇంత పరిచయం ఉన్నా... తదనంతరం ఓ పరోక్ష భేధం ఏర్పడింది. నేను హైదరాబాదు వార్త దినపత్రికలో సినిమా పేజీ ఇన్ చార్జి గా ట్రైనింగ్ లో ఉ



న్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. కానీ మంచి ప్లేస్ దొరకలేదని నేను వెనుతిరిగాను. కానీ నా సినిమా మోజు గ్రహించిన మిత్రులు రాజదర్బార్ మోహనరావు ఆపారు. ఆనాటి డిఎస్పీ బత్తిన శ్రీనివాసులు, ఎస్సై భరత్ మాతాజీ, లింగం అమర్ ప్రసాద్, ఆంధ్రాబ్యాంక్ సదానంద్ మీటింగ్ పెట్టుకుని నన్ను ఉద్యోగంలోనే చేరేలా ఒప్పించారు. కానీ ప్లేస్ విషయంలో రాజకీయం తప్పలేదు. అది ఎమ్మెల్యే గా ఉన్న సీతాదేవిని త్రోసిరాజని సాధించాల్సివచ్చింది. సాధించాం కూడా. ఆ ఫిర్యాదును హోంమంత్రి మాధవరెడ్డి గారు తేల్చాల్సి వచ్చింది. ఇంతకీ విషయం నాది అని ఆమెకు తెలియదు. ఆమెకు చెప్పాలని నాకు తెలియదు. విజయ డెయిరీ డైరెక్టర్ గా పని చేసిన సీతాదేవి దాని అభివృద్ధికి నాటి ఛైర్మన్ మండవ జానకి రామయ్య కు నేటి ఛైర్మన్ చలసాని ఆంజనేయులుకు చాలా బాగా సహకరించారు. తాను మాజీ మంత్రి అనే అహంకారం వదిలేసి పాలఫ్యాక్టరీ ఎదుగుదలకు సంపూర్ణంగా సహకరించి రైతులకు లాభం చేకూర్చారు. మండవ జానకి రామయ్య జీవిత చరిత్రను నేను రచించగా దానిని ఆవిష్కరించే కార్యక్రమంలో తుర్లపాటి కుటుంబరావు, నాటి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, లోక్ సత్తా జయప్రకాష్ నారాయణతో పాటు యెర్నేని సీతాదేవి కూడా పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో పలకరించు కోవడమే ఆఖరు. గుడివాడ ప్రాంత మహిళా నేతగా, కృష్ణా జిల్లా ముద్దుబిడ్డ గా, మాజీ మంత్రి వర్యురాలిగా, రైతు శ్రేయస్సు కోసం పాటుపడిన కుటుంబంగా, సమర్థవంతమైన రాజకీయ నాయకురాలిగా ఆమె చరిత్ర ఎప్పటికీ మాసిపోదని, రుద్రపాక గ్రామ సీమ నుండే రాష్ట్రాన్ని పాలించిన పిన్నమనేని కోటేశ్వరరావు వలె , కొండూరు నుంచి పరిపాలించిన సీతాదేవి కూడా ఆదర్శప్రాయం అని విశ్వసిద్దాం. ఇక్కడే ఒక అతిలోక చింత కలిగించే విషయం చెప్పాలి. గుడివాడ తొలి మహిళా ఎమ్మెల్యేగా పనిచేసిన ముసునూరి(యెర్నేని )కస్తూరి గారి తండ్రి గారు యెర్నేని సాధు సుబ్రహ్మణ్యం గారు. ఈ సాధు సుబ్రహ్మణ్యం గారే పొట్టి శ్రీరాములు ను గుడివాడ తీసుకుని వచ్చి కొమరోలు గాంధీ ఆశ్రమంలో పది సంవత్సరాలు పోషించారు. శ్రీరాములు గారి ఆత్మార్పణ కథనంలో సర్వస్వం సాధుసుబ్రహ్మణ్యం గారే. అది వేరే కథ. పరిశోధనాత్మక కథ. ఎమ్మెల్యే కస్తూరి గారు ఆకస్మికంగా మరణించారు. దానితో కాంగ్రెస్ పార్టీ తరుపున యెర్నేని సాధు సుబ్రహ్మణ్యం గారే ఉప ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. ఇంత వరకు కథ ఓకే. కానీ ఇద్దరు ఎమ్మెల్యేలుగా పనిచేసిన యెర్నేని సాధు సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఈరోజు తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, చెప్పుకోవడానికి చరిత్ర లేదు. వాళ్ళ పిల్లలు, వారసులు కొమరోలు గాంధీ ఆశ్రమం నుంచి కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా గుడివాడకు రోజూ నడిచి రావడం జీర్ణించుకోలేని నిజం. వాళ్ళను , పిచ్చి వాళ్ళు అనుకొని కొందరు రాళ్ళతో కొట్టడం మరింత దారుణం. గాంధీజీ మూడు సార్లు ఇక్కడికి వచ్చారు. తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ వచ్చారు. ఎందరో దేశనాయకులు సందర్శించిన గాంధీ ఆశ్రమం ఇప్పుడు ఆక్రమణలతో అడిగేవారు లేక శుష్కించి పోయింది. ఆ యెర్నేని కుటుంబంలోని వాళ్ళు అక్కడ ఉన్నారో పోయారో కూడా తెలియదు. మా కులం అనే సానుభూతి కూడా ఇక్కడ ఎవ్వరికీ లేదు . ఎవరికోసం వారి త్యాగాలు అంటే సమాధానమే లేదు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వచ్చింది అంటేనే పొట్టి శ్రీరాములు. ఆ శ్రీరాములు జీవితానికి అర్థం అందించింది, చివరకు ఆయన చితికి నిప్పు పెట్టింది యెర్నేని వారు. ఈ విషయం ఎందుకు చెప్పానంటే... ఒకసారి ఎమ్మెల్యే అయితే కోటాను కోట్ల రూపాయలు సంపాదించవచ్చు అని ఈనాడు భావిస్తున్నారు. మరి ఇద్దరు యెర్నేని కుటుంబంలోని తండ్రి కూతుళ్ళు ఎమ్మెల్యేలుగా ఎంత సంపాదించాలి. ఏం సంపాదించారు. అలాగే ఈరోజు కన్నుమూసిన మరో యెర్నేని కుటుంబీకురాలు యెర్నేని సీతాదేవి కుటుంబం కూడా పెద్దరికం, మన్నింపు చాటున ఉన్నది వదిలించుకోవడం తప్ప ఎంత సంపాదించారో అనేది లేదు. మగపిల్లలకు పెళ్ళిళ్ళు కూడా అయ్యాయో లేదో తెలియదు. నిత్యం రైతు సమస్యలంటూ దేశం పట్టుకు తిరిగారు యెర్నేని నాగేంద్ర నాథ్. నిత్యం ప్రజల తోనే ఫుల్ టైం వాడిలా పనిచేశారు యెర్నేని రాజా రామచందర్. చివరికి అల్జీమర్స్ వ్యాధితో జ్ఞాపకశక్తి కోల్పోయారు. తన సమస్యలు గురించి ఆలోచనే లేకుండా అలుపులేక పోరాటం చేసి, అడిగిన వారికోసం ఏమీ ఆశించకుండా పనిచేసింది యెర్నేని సీతమ్మ. హైదరాబాద్లో కూతురు ఇంట్లో నిద్రలోనే ప్రాణం వదిలేసిన సీతమ్మది గొప్ప చావే. కానీ వీరందరి త్యాగం రేపటి తరాలకోసం. కానీ ఆ విశ్వాసం నానాటికీ మసకబారి పోతుండటం ఎంత విచిత్రం. వెలుగు రేఖ పుస్తకంలో తమ కుటుంబ పేర్లే కాకుండా ఆ ఊరిలో కులాలకు మతాలకు అతీతంగా అన్ని కుటుంబాల వంశాలు పేర్లను చేర్చి రాయించిన యెర్నేని నాగేంద్ర నాథ్, సీతాదేవిలను ఎందుకు అలా అని అడిగితే..." ఊరంటే మేమే కాదుగా...వారంతా ఉంటేనే అది మా ఊరు..." అన్నారు. ఇలాంటి వారు ఉంటారా ... అందుకే ఇంత రాసాను. అలాంటి త్యాగచరితులను మాత్రం నాలాంటి వాళ్ళు బ్రతికిస్తూనే ఉంటారు. బుధవారం యెర్నేని సీతాదేవి అంతిమ యాత్ర జరిగింది.

**డాక్టర్ ఎమ్మెస్సీ సత్యనారాయణ బాబు (కపర్ది).**

## రాయదుర్గం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా జానకిరామ్

**రాయదుర్గం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీఎస్పీ పార్టీ తరపున రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షునిగా మండి జానకి రాముడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్టేట్ సెక్రటరీ, రాయదుర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు మంగళవారం ప్రకటించారు. బీఎస్పీ పార్టీ అభివృద్ధి కోసం మంచి పేరు తెచ్చుకునేలా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. నేటి నుండి జగన్ కోసం జానకిరామ్ కాదని, జనం కోసం జానకి రామ్ అంటూ పేర్కొన్నారు.

# కృష్ణా విశ్వవిద్యాలయం చుట్టూ మూడంచల పటిష్ట భద్రత!!




**మచిలీపట్నం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి మచిలీపట్నం రుద్రవరం గ్రామ సమీపంలో ఉన్న కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును, ఈవీఎంలను భద్రపరిచిన ప్రదేశాలను సందర్శించారు. అనంతరం ఈవీఎంల భద్రతను అక్కడ చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులతో మాట్లాడి ఎలాంటి భద్రతను కల్పిస్తున్నది, ఎంతమందితో కలిపిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం చుట్టూ స్ట్రాంగ్ రూములలో సీసీ కెమెరాలతో నిరంతర నిఘా కల్పిస్తున్నాము. రూఫ్ టాప్ భద్రతను, నిరంతరం లైటింగ్ విద్యుత్ అంతరాయం లేకుండా ఆయా శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాము. ఈవీఎంల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తూ సీసీ కెమెరాలతో నిఘా కల్పించడమే కాకుండా ఈవీఎంలను భద్రపరిచిన ప్రాంతం నుండి 100 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రాంతంగా పరిగణించి ఏ ఒక్క వ్యక్తినీ లోనికి అనుమతించడం లేదని విశ్వవిద్యాలయం చుట్టూ ప్రస్తుతం మూడంచల భద్రత వ్యవస్థ కింద పటిష్టంగా ఉందని, బయట వ్యక్తులు ఎవరు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు లోనికి ప్రవేశించకుండా అనుమతి ఉన్నవారు మాత్రమే ప్రవేశించే విధంగా ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్క చెక్పోస్టో ఏ వాహనాలు లోనికి ప్రవేశించేది ఎవరు వెళ్ళేది తెలుసుకునే లాగ్ బుక్ లు నిర్వహిస్తున్నామని, అక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే లోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. కౌంటింగ్ రోజున బాడీ వార్మ్ కెమెరాలు, వీడియో కెమెరాలతో, డ్రోన్ల ద్వారా అక్కడ యొక్క పరిస్థితులను ఎప్పటికప్పుడు రికార్డు చేయడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూమ్ చుట్టూ హై డెఫినిషన్ కలిగిన సీసీ కెమెరాలు అమర్చి అనుమతి లేకుండా ఎవరూ లోనికి ప్రవేశించకుండా అక్కడ సిబ్బంది యొక్క తీరుతెన్నూలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరివేక్షించడం జరుగుతుంది. కేవలం స్ట్రాంగ్ రూములు వద్దే కాకుండా రాత్రికాల సమయంలో మరి కొంతమంది అదనపు సిబ్బందితో భవనాలు చుట్టూ పహారా కాస్తూ, ముందస్తుగా అగ్ని ప్రమాదం సంభవించే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని నిలువరించేందుకు ఫైర్ వాహనాన్ని కూడా అదనంగా ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన బందోబస్తులో భాగంగా రోజుకో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. జూన్ 4వ తేదీ న జరిగే కౌంటింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, అవసరం మేరకు అదనపు సిబ్బందిని నియమిస్తున్నామని, ఈవీఎంలను తీసుకొచ్చేందుకు వీలుగా ప్రత్యేక భారీ గేట్లు , వాహనాలను నిలిపించేందుకు ప్రత్యేక పార్టీను నిర్దేశిత దూరం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని మీడియా పాయింట్, ఓట్ల లెక్కింపుకు సంబంధించిన అభ్యర్థులకు ఏజెంట్లకు ఒక పాయింట్ను ఇతర కార్యకర్తలు వేచి ఉండేందుకు వీలుగా విడివిడిగా పాయింట్లు ని ఏర్పాటు చేసి ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ అస్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి సుభాష్ , బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్ , ఇన్స్పెక్టర్ జేవి రమణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సరైన నిర్వహణతో సాఫీగా కౌంటింగ్

- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో జాగ్రత్తగా ఉండాలని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన నిర్వహణ నైపుణ్యాలతో కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా




జరిగేలా సన్నద్ధులు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. మంగళవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్పై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు... పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ప్రాక్టికల్గా ఓట్ల లెక్కింపులోని దశలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు నోవా, నిమ్రా కళాశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్సీ), పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవోసీ), హోం ఓటింగ్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపీబీఎస్) ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపును ప్రొఫెషనల్గా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని.. సరైన నిర్వహణ నైపుణ్యాలతో ఈ బ్యాలెట్ల లెక్కింపును విజయవంతంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తిచేయొచ్చన్నారు. ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యంత ప్రధానమన్నారు. ప్రతి టేబుల్కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ ఉంటారని.. ఈ అధికారుల బృందాలను కౌంటింగ్ టేబుళ్లకు అనుసంధానించేందుకు జూన్ 4న కౌంటింగ్ ప్రారంభానికి ముందు ర్యాండమైజేషన్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఫారం-13సీ, ఫారం-13ఏ (డిక్లరేషన్), ఫారం-13బీ స్థాయుల్లో రిజెక్షన్ల నిబంధనలు, డిక్లరేషన్లో సీరియల్ నంబరు, ఓటరు సంతకం, అటెస్టర్ సంతకం తదితరాలతో పాటు బ్యాలెట్లో మార్కింగ్, ట్యాబ్యులేషన్ తదితరాలకు సంబంధించిన అంశాలను వివరించారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది అడిగిన వివిధ సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్వో కె.మాధవి, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ఎన్వీ శివప్రసాద్యాదవ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు విశ్రాంతి రోజులా???

## సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయా???

**మచిలీపట్నం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం






ఎన్నికల నియమావళి నుండి కొంత మంది వార్డు సచివాలయం సిబ్బంది పనితీరుపై అనేక విమర్శలు చేస్తున్నారు. పదిమంది ఉద్యోగ సిబ్బందితో పని చేయాల్సిన సచివాలయాలలో ఒకరు ,ఇద్దరు మాత్రమే కనిపిస్తున్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం కొన్ని సచివాలయాలలో సిబ్బంది రాక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. సచివాలయాల్లో కొంతమంది ఉద్యోగులు రాక సచివాలయానికి పని పై వచ్చిన చాలా మంది ప్రజలు వెను తిరుగుతున్నారు. పదిమంది ఉద్యోగులతో పనిచేసే సచివాలయాలు ఏదో ఒక సమయంలో ఆన్లైన్ అటెండెన్స్ వేసుకోవడానికి మాత్రమే సచివాలయానికి వస్తున్నారని. ఉద్యోగం విధులను మామా అనిపిస్తున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో సచివాలయంలో పని చేసే ఉద్యోగులు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గం వరకు పని గంటలు విధులు నిర్వర్తించాల్సిన ఉంది. ఐతే దీనికి విరుద్ధంగా ఉంది కొంత మంది ఉద్యోగులు తీరు ఉంది. ఏదో ఒక సమయంలో సచివాలయానికి వచ్చి ఒక పది నిమిషాలు మాత్రమే దర్శనమిచ్చి అనంతరం ఏదో ఒక పని మీద బయటకు వెళ్లి తమ సొంత పనులు చక్కబెట్టుకుంటారని, ఇంకొంతమంది ఎండ తీవ్రత తట్టుకోలేక ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు ప్రజలు. సచివాలయం కొంతమంది ఉద్యోగులు సచివాలయానికి అడపదడపా వస్తు నెల జీతం తీసుకుంటున్నారని జీతం కు సరిపడా ఉద్యోగా విధులను సచివాలయంకు కేటాయించడం లేదని ఇంకొంతమంది విమర్శిస్తున్నారు. ఏదో ఒక పని పై సచివాలయం కు వెళ్లిన ప్రజలకు ఉద్యోగులందరు కలిసి ఒక చోటకు చేరి ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటూ,ఫోన్ లో పాటలు వింటూ దర్శనమిచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులు పూర్తి సమయం విధుల నిర్వర్తించాలని ప్రజలకు కోరుకుంటున్నారు. సచివాలయంలో సిబ్బంది రాక దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలపై సచివాలయం అడ్మిన్ ను వివరణ అడుగగా సచివాలయంలో మొత్తం ఎనిమిది మంది ఉద్యోగులు పని చేస్తున్నారని ఇద్దరు డిప్యూటేషన్ పై కలెక్టర్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్నారని మరో 3గురు క్లస్టర్లో డిమాండ్ నోటీసులు సర్వ్ చేస్తున్నారని సమాధానం ఇచ్చారు.

# ఇంటింటి సర్వే చేసి, ప్రజలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోండి

- సిబ్బందిని పెంచి ఖచ్చితంగా సర్వేని పక్కగా నిర్వహించండి
- మంచినీటి శాంపిల్స్ ని టెస్టింగ్ కి గుంటూరు పంపించండి
- నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు




**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఉదయం మొగల్రాజపురం లోని పటమట వారి వీధి, గుమ్మడి వీధి, అట్లూరి పర్వతమ్మ విధి, వాటర్ ట్యాంక్ రోడ్డు, ఆశ్రమం రోడ్డు, బోయపాటి వారి వీధి లో వస్తున్న మంచినీటి సరఫరా పరిశీలించారు. తదుపరి మొగల్రాజపురం వాటర్ ట్యాంక్ ను సందర్శించి, వాటర్ ట్యాంక్ లో నుండి సరఫరా అవుతున్న నీటిలో ఏదైనా సమస్య ఉందా అని చూశారు. అన్ని సక్రమంగా ఉండటం గమనిం చారు. తదుపరి, అక్కడ నివసిస్తున్న స్థానికులతో మాట్లాడి మంచినీటి సరఫరలో ఎటువంటి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యక్షంగా మంచినీటి సరఫరాను, సిబ్బందితో పరిశీలించారు.



ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మొగల్రాజపురం లోని కేస్ ఒకటేనని, కుటుంబ సభ్యులలో కానీ చుట్టుపక్క ఇళ్లల్లో కానీ డయేరియా కేసులు లేవని తెలిపారు. అయినప్పటికీ ముందుగా మంచినీటి శాంపిల్ పరీక్షించగా ఎటువంటి కలుషితం లేదు అని వచ్చినప్పటికీ మరికొన్ని టెస్ట్ల కొరకు మంచినీటి శాంపిలస్ను గుంటూరు ల్యాబ్ కి పంపించాని, ప్రజల అవగాహన కొరకు కాచిన నీటిని తాగాలని అవగాహన కల్పిస్తున్నామని కమిషనర్ అన్నారు. ముందస్తు నివారణ కొరకు ఇంటింటి సర్వే నిర్వహించి త్రాగునీటి విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అందుకు అవసరమైతే సిబ్బందిని పెంచి సర్వేనిపక్కగా నిర్వహించమని, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు అడిషనల్ కమిషనర్ జనరల్ మహేష్, జోనల్ కమిషనర్ 3 శివరామకృష్ణ, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 3 చంద్రశేఖర్, డి ఈ లు, ఏ ఈ లు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో



మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 వ,జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ...తెలుగువారి ఆరాధ్య దైవంపేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతితెలుగు చలనచిత్ర పరిశ్రమలోనిర్మాతగా, దర్శకుడిగా, నటుడిగా,ముద్ర వేసుకుని కళామతల్లి ముద్దు బిడ్డగా ఎన్టీఆర్ ముద్ర వేసుకొన్నారని అన్నారు. అలాగేఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడు, గుడ్డ, నీడ, నినాదంతో 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీని స్థాపించికేవలం 9 నెలలు అధికారంలోకి వచ్చినఅన్న నందమూరి బసవతారక రామారావు యుగపురుషుడన్నారు. ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకల్లోతెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు చేతుల మీదగా కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులు కు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోడివిజన్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జెస్, యూనిట్ ఇన్చార్జెస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే సహించం

● ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు



**పెడన,మే 28 (వార్తాప్రభ) :** రైతులకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు అన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ శాఖకు సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ పంపిణీలో అవకతవకులు జరిగాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎంపిపి స్పందించారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా తాము చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మేరకు అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులకు న్యాయం జరగవలసిన అవసరం ఉందన్నారు. ఈ నిధుల పంపిణీ విషయంలో అవకతవకలకు పాల్పడినది ఎవరైనా సరే తగువిధంగా శిక్షింపబడటం ఖాయమన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తాము విశ్రమించేది లేదని ఎంపీపీ అన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

# ప్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి చిన్నాల చిన్నా గారు వీరమాచనేని బుజ్జి గారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వీరమాచనేని శ్రీదేవి, దాసరి బెనర్జీ మొవ్వా రామారావు మేడేపూడి రామ్మోహనరావు వడ్డీల లక్ష్మి గార్లు కేకును కట్ చేసి 101వ జయంతి ఉత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ గారు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ కారణజన్ముడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్యనారాయణ, వీరమాచినేని బుజ్జి, మేడేపూడి రామ్మోహన్రావు, వడ్డీ లక్ష్మి, కర్ర ప్రసాద్ పౌల్,వడ్లమూడి ఆంజనేయులు, ఆళ్ళ సురేష్, కడవకొల్లు రాజేష్, పొట్లూరు బోస్ ,సత్యనారాయణ,బోను ఉదయ్ , రామచంద్రరావు, గొట్టాపు వాసు,ఇమ్మంది రంగారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపులపాడు మండలం లోని మెట్ట ప్రాంతం అభివృద్ధికి ఆద్యుడు ఎన్ టి ఆర్



**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** ఈరోజు ఉదయం రంగన్న గూడెం గ్రామ తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు గారి 101 వ జయంతి సందర్భంగా రామారావు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ఎం పి టి సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గారు 1983 లో అధికారంలోకి వచ్చాక హార్స్ పవర్ కి 50 రూ చొప్పున కరెంట్ ఇచ్చి మెట్ట ప్రాంతాల్లో అభివృద్ధి కి ఆద్యుడు అయ్యాడని అలాగే 2024 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి మెట్ట ప్రాంతాల్లో అభివృద్ధి కి శ్రీకారం చుడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మొవ్వ వేణు గోపాల్, గ్రామ ఎం పి సి ఎస్ అధ్యక్షుడు మొవ్వ శ్రీనివాస్ రావు, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, కసుకుర్తి వెంకట శాస్త్రులు, కసుకుర్తి నరసింహ రావు, పుసులూరు పూర్ణ వెంకట, ప్రసాద్, కసుకుర్తి నాగభూషణం, ద్రోనవల్లి హరిబాబు, ద్రోనవల్లి నాగమణి, మొవ్వ పూర్ణచంద్రరావు, నెర్సు తాతయ్య, మందపాటి రాంబాబు, ఆలపాటి రవికిషోర్, కసుకుర్తి కృష్ణ, కిషోర్, కొల్సు గంగాజలం, కొల్సు రాంబాబు, నెర్సు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈడుపుగల్లులో పోలీసుల కార్డన్ సెర్చ్

● 20 ద్విచక్రవాహనాలు సీజ్





**కంకిపాడు,మే 28 (వార్తాప్రభ) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వచ్చే నెల 4వ తేదీన ఫలితాలు వెలువడనున్న విషయం విధితమే. దీనిలో భాగంగా ఫలితాల రోజున జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలో కూడా ఎలాంటి సంఘటనలు జరకుండా ఉండేందుకు గాను మండలంలోని పలు గ్రామాల్లో కార్డెన్ చెర్చ్ నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. ఈ క్రమంలో మంగళవారం డీఎస్పీ సూర్య దిశానిర్దేశంతో కంకిపాడు సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈడుపుగల్లు గ్రామంలో పోలీస్ బృందం ఆధ్వర్యంలో కార్డెన్ చెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు ఉంటే వారి వివరాలను తెలుసుకున్నారు. అదే విధంగా ఎలాంటి పత్రాలు లేని 20 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. కార్డెన్ చెర్చ్‌లో పెనమలూరు సీఐ రామారావు, కంకిపాడు ఎస్సై సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో పఠనాసక్తి పెంచుతున్న గ్రంథాలయాలు





**నందవరం,మే 28 (వార్తాప్రభ) :** నందవరం విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేందుకు, వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో ఏప్రిల్ 29 జూన్ 6 తేదీ వరకు వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు గ్రంథాలయాలు వేదికలుగా మారాయి. వైజ్ఞానిక, సాంస్కృతిక, సృజనాత్మక కళా రంగాలపై ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు ఆంగ్ల భాషలో సంభాషణ, చిత్రలేఖనం రంగులు వేయడం, కాగితంతో కళారూపాలు చెస్ ఆడుతున్న విద్యార్థులు తయారు చేయడం, సంగీతం, నృత్యం, బొమ్మల తయారీ, నటనలో శిక్షణ ఉంటుంది. క్యారమ్స్, చెస్ ఆటలు ఆడిస్తున్నారు. పిల్లలు వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వై శివరామప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ తృతీయశ్రేణి శాఖ గ్రంథాలయం, రాజేంద్రనగర్, గుడివాడ నందు జరుగుచున్న వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా మంగళ వారం విద్యార్థులకు లేమన్ & స్పూన్, క్యారమ్స్ మరియు పుస్తక పఠనం చేయించటం నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వహుకురాలు పి. శాంతి ఒక ప్రకటనలో తెలియజేసింది.**

–గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :

# యుగపురుషుడు ఎన్టీఆర్

● రాజావాసిరెడ్డి భూపాలప్రసాద్ చౌదరి




**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** సినీ పరిశ్రమలో ఎదురు లేని కథానాయకుడిగా, రాజకీయాల్లో తిరుగులేని ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన అద్వితీయ చరితుడు,యుగపురుషుడు ఎన్టీఆర్ అని తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు రాజావాసిరెడ్డి భూపాల ప్రసాద్ చౌదరి అన్నారు.విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 101వ జయంతి వేడుకలు మంగళవారం అమరావతి లోని ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భూపాల ప్రసాద్ మాట్లాడుతూ ఎందరు దేవుళ్ళు ఉన్నా వెండితెర దైవం ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. కలియుగ వేంకటేశ్వరుడు, రాముడు,కృష్ణుడు కూడా ఎన్టీఆరేనన్నారు. చందమామ అందరికీ చందమామే అలాగే అందరికీ అన్నగారు ఎన్టీఆరేనన్నారు.రక్త సంబంధం లేకపోయినా బ్రదర్ అని అందర్నీ పలుకరించే అందరి బడా భాయి ఎన్టీఆరేనన్నారు.ప్రతీ తెలుగింటి ఆడపడుచును తన చిట్టి చెల్లెలుగా భావించే వెండితెర బ్రదర్ ఎన్టీఆర్ అన్నారు.తోడపుట్టకపోయినా ఆడపడుచుల అందరికీ అనురాగం పంచియిచ్చే అన్నయ్య ఎన్టీఆరే అన్నారు.వెండితెర వెలుగే కాదు రాజకీయ దురంధరుడు కూడా ఎన్టీఆరేనన్నారు.తెలుగు జాతి మనది అంటూ గొంతెత్తి చాటిన తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అనీ కొండవీటి సింహం,బెబ్బులి పులిలా రాజకీయ రంగంలోకి దూసుకుపోయారన్నారు.జానపద చిత్రాల అగ్గి పిడుగు, కృష్ణదేవరాయలు అనగానే వెంటనే స్ఫురణకు ఆయన పేరే వస్తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్యమండలి ప్రధాన కార్యదర్శి జె.వి.మోహన్‌గౌడ్ మాట్లాడుతూ పౌరాణిక చిత్రాలలోనే కాదు సాంఘికాల్లో కూడా తన విశ్వరూపం చూపించగలిగిన దక్షత గల కర్తవ్య పారాయణుడు ఎన్టీఆరేనన్నారు. అందరిచేత శభాష్ రాముడు అనిపించుకున్న తారకరాముడు ఆయనేనన్నారు.లక్షలాది నిండు హృదయాల్లో గుడిగంటలు మోగించిన లక్షాధికారిగా గుర్తుచేశారు.తల్లా పెళ్ళామా అని చూడకుండా ఇద్దరికీ సమాన కుటుంబ గౌరవం హోదా కల్పించిన తెలుగు బిడ్డ ఆయనేనన్నారు.సహాయ కార్యదర్శులు పులి రమణారెడ్డి, చైతన్య జంగా మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచగుర్తింపు తీసుకొచ్చిన గొప్పనటుడు ఎన్టిరామారావు అన్నారు.సినీ పరిశ్రమలో కథానాయకుడిగా ఎదురులేని, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా తిరుగులేని వ్యక్తిగా రాణించారన్నారు. తెలుగు సినిమా పరిశ్రమ బలోపేతానికి తమ శక్తివంచన లేకుండా కృషిచేశార న్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్యమండలి కోశాధికారి ముప్పాళ్ల శ్రీనాథ్, కమిటీ సభ్యులు కన్నెగంటి రవీంద్రనాథ్‌ఠాగూర్ తదితరులు పాల్గన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో కాగిత



**కృత్తివెన్ను,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా పెడన నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలం ఎండపల్లి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచిందని, ప్రజల జీవన మార్గానికి ఆశాజ్యోతి లా నిలిచిందని, ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిందని, ఆయన ఆశయాల బాటలో పార్టీ ముందుకు దూసుకుపోతుందని, ఆయన ఆశ సిద్ధి లక్ష్యాల కోసం ప్రతి ఒక్కరూ మరింతగా శ్రమించాలని, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన వంతు కృషిగా పార్టీని బలోపాతం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అతి త్వరలో రానున్న రోజుల్లో వెలువడే ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి పార్టీ అభ్యర్థులే గెలిచి విజయ బావుటా ఎగురవేస్తారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 జూన్ 9వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తప్పక ప్రమాణ స్వీకారం చేస్తారని పునరుద్ఘాటించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశమంతా చాటి చెప్పిన ఎన్టీఆర్ యుగ పురుషుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయ–ుకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా నూతన యం.బి బెత్లెహేమ్ చర్చి ప్రతిష్ట వేడుక



**ఎమ్మిగనూరు,మే 28 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు మండలం కె .నాగలాపురం గ్రామంలో యం.బి బెత్లెహేము చర్చి ప్రతిష్ట వేడుక ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు గుమ్మల జానయ్య కీర్తిశేషులు అప్పారావు గారు, ఆనాటి కాలంలో ఇల్లు లేకపోయినా మందిరం నిర్వహించి క్రీస్తును పరిచయం చేయడం జరిగింది. వారి యొక్క అమూల్యమైనటువంటి ప్రార్థనలు ఈ రోజున ఫలించాయని వారు. గుర్తు చేశారు. అయితే రెవరెండ్ డాక్టర్ కెనన్య,జాన్ శంకర్ రావు మాట్లాడుతూ ప్రతిష్ట అనగా గోడలు ప్రతిష్టించడం కాదు. గుండెలు(మనస్సులు) ప్రతిష్టించటం. కోవటమని వారు తెలిపారు. దైవ వర్తమానికులు ప్రకాష్ మాట్లాడుతూ. ఇది కె నాగలాపురం కాదు ఏసయ్య నాగలాపురం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసరనేని కమల ,కె ప్రసాద్ , మరియు సంఘ పెద్దలు గుమ్మల యేసన్న , మంచోదు కాటెన్న ,మంచోదు మారెప్ప , మంచోది ఇస్రాయిల్ , పెండ్యాల శ్యామ్ , సంఘ యూత్ మరియు సంఘస్తులు, బంధువులు ,స్నేహితులు, శ్రేయోభిలాషులు, అనేకులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

● ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బాపులపాడు మండల తెదేపా నాయకులు.



**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెదేపా కమిటీ ఆద్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాపులపాడు మండల తెదేపా అద్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా వెలుగొందుతున్న వేళ మంచి సంపాదన వదులుకొని ఆదరించిన ప్రజల బాగుకోసం రాజకీయ క్షేత్రంలో దిగి సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, తెలుగువారి ఆత్మగౌరవం విరబూయించిన కారణజన్ముడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్య నారాయణ ప్రసాద్ (సూర్యం) మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, అప్పటి కాంగ్రెస్ దుష్ట పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి నవమాసాల దశలోనే ఆంధ్రప్రదేశ్ అధికార పీఠాన్ని అధిష్టించి కుటిల రాజకీయాలకు సమాధి కట్టి, రాజకీయాల్లో, పరిపాలనలోనూ ఎన్టీఆర్ తనదైన శకాన్ని సృష్టించుకొనంనారని తెలిపారు. ఏ ఆశయాల కోసమైతే ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో అవే ఆశయాల కోసం నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటలలో, జన హృదయాలలో ఎన్టీఆర్ చిరస్మరణీయులే అని తెలుపుతూ అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ప్రకటించాలని రాబోయే ఎన్డీయే కూటమి ప్రభుత్వం తప్పక కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, మేడికొండ సోంబాబు, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకన్న, సజ్జా చలమారావు, చలసాని శ్రీనివాసరావు, మండాది రవీంద్ర, మజ్జిగ నాగరాజు, భాను కుమార్, మైలవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆముదం ఆకులతో ఇలా చేస్తే బాడీ పెయిన్స్ తగ్గుతాయట..

VARTHAPRABHA HEALTH








ఆముదంలో ఎన్నో ప్రత్యేక గుణాలు ఉంటాయి. ఈ నూనెతో పాటు.. ఆముదం ఆకులని వాడినా ఆ బెనిఫిట్స్ అన్నీ అందుతాయి. పెరిగిన అవగాహనతో చాలా ఆముదాన్ని వాడుతున్నారు. దీని వల్ల చాలా లాభాలున్నాయి. పాత కాలం నుంచి ఈ నూనెని వాడడం విశేషం. ఈ నూనెలో ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి. ఆయుర్వేదంలో ఈ నూనెని ఎన్నో రకాలుగా వాడతారు. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గాయాలను నయం చేయడం నుంచి మలబద్ధకం వరకూ అన్నింటినీ దూరం చేస్తాయి.


**ఆముదంతో లాభాలు..** ఆముదం ఆకులని గతంలో చాలా రకాలుగా వాడేవారు. దీని వల్ల కాళ్ళనొప్పులు, చేతి నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుమునొప్పి, మెడనొప్పి, భుజనొప్పి వంటి సమస్యలకి వాడతారు.

**ఆముదంతో లాభాలు..** సాధారణంగా ఆముదాన్ని చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకూ కడుపులో నులి పురుగులని తగ్గించేందుకు 10 మి.లీ 15 రోజులకి ఓసారి వాడొచ్చు. రెగ్యులర్‌గా వాడితే అజీర్ణ సమస్యలు, పైల్స్, మొదలైన సమ–స్యలు తగ్గుతాయి.

**నొప్పులని తగ్గించేందుకు..** నొప్పి నివారణికి ఏం చేయాలంటే ఆముదం ఆకులని తీసుకుని వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నూనెలో ఫ్రై చేయాలి. ఆపై వాటిని గుడ్డలో కట్టి.. నూనెతో పాటు వేయించిన ఆకుల గుడ్డని నొప్పి ఉన్న చోట పెట్టండి. వీలైతే అక్కడ ముడివేయండి. దీని వల్ల ఇది నొప్పి నివారణిగా పనిచేస్తుంది.

**వాడే ముందు..** ముదం నూనె అజీర్తికి బాగా పనిచేస్తుంది. కడుపు సమస్యల్ని ఇది చాలా బాగా దూరం చేయగలదు. ఇందుకోసం వాడే ముందు ఆయుర్వేద డాక్టర్‌ని కలిసి వారి సలహా తీసుకోవడం ఉత్తమం.

# జామాకుల్ని ఇలా ముఖానికి అప్లై చేస్తే మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుంది..





జామ పండు ఆరోగ్యానికి మంచిదో.. జామాకులు కూడా అంతే బెనిఫిట్స్‌ని కలిగి ఉన్నాయి. వీటిని వాడడం వల్ల చర్మానికి ఎలాంటి లాభాలున్నాయో తెలుసుకోండి. చర్మ సంరక్షణ అనేది చర్మాన్ని కాపాడుకోవడం. దీని కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మొటిమలు, వృద్ధాప్యం, చర్మంపై ముడతలు పీహెచ్ ఇన్ బ్యాలెన్స్ వంటి సమ–స్యలు వస్తాయి. వీటిని దూరం చేయడానికి ఎలాంటి ఇంటి చిట్కాలు వాడాలి.. జామాకుల్ని వాడితే ఎలాంటి సమస్యలు దూరమవుతాయో తెలుసుకోండి.

**మొటిమలు దూరం చేయడానికి..** జామాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మొటిమలకి కారణమయ్యే బ్యాక్టీరియాని నాశనం చేస్తుంది. దీనికోసం జామాకుల్ని గ్రైండ్ చేసి ఆ రసాన్ని తతీసి ముఖానికి రాయండి. దీనివల్ల సెబమ్ స్రావం తగ్గి మొటిమలు తగ్గుతాయి.

**చర్మ సమస్యలకి..** మన బాడీలో హిస్టామిన్ అనే పదార్థం విడుదల చేస్తుంది. దీని కారణంగా వాపు వంటి సమస్యలు కనిపిస్తాయి. జామాకుల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి హిస్టామిన్‌ని ఉత్పత్తిని తగ్గిస్తాయి. చర్మ సమ–స్యలు ఉన్నవారు జామాకుల్ని ఆవుపాలతో గ్రైండ్ చేసి దీనిని అప్లై చేయడం వల్ల చర్మ వ్యాధులు దూరమవుతాయి.

**ముఖం నలుపు తగ్గడం..** ఎండలో బయటికి వెళ్ళడం, కంప్యూటర్ వంటి స్క్రీన్స్‌కి గురికావడం వల్ల ముఖం నల్లగా మారుతుంది. దీంతో నల్ల మచ్చలు ఏర్పడతాయి. జామాకులు వీటిని దూరం చేస్తాయి. దీని కోసం ఓ గిన్నె నీటిలో 4 జామాకుల్ని వేసి మరిగించాలి. దీనిని వడగట్టి ఆ నీటితో ముఖాన్ని క్లీన్ చేస్తే ముఖం నలుపు తగ్గుతుంది.

**యవ్వనంగా..** వయసు పెరిగేకొద్దీ ముఖంపై గీతలు, నల్ల మచ్చల వంటి వృద్ధాప్య లక్షణాలు ఏర్పడతాయి. వీటిని దూరం చేయడంలో జామాకులుబాగా పనిచేస్తాయి. జామాకుల్ని క్లీన్ చేసి వాటిని పేస్టులా చేసి రసం తీసి రెగ్యులర్‌గా అప్లై చేస్తే చర్మం యవ్వనంగా మారుతుంది.

# జంక్ ఫుడ్ వల్లే సరైన సమయంలో ఋతుక్రమం జరగటంలేదు - ఐసిడిఎస్ పిడి జి.ఉమాదేవి

● మైలవరం ఐసిడిఎస్ కార్యాలయంలో ఘనంగా 'ఋతుక్రమం డే' ● ఋతుక్రమం,ఆరోగ్యం, పరిశుభ్రతపై జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు ● ఋతుక్రమం గురించి తెలియజేసే పోస్టర్లు ఆవిష్కరణ






**మైలవరం,మే 28 (వార్తాప్రభ) :** కాలేజీలకు వెళ్లి చదువుకునే అమ్మాయిలు ఎక్కువగా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల వారిలో సరైన సమయంలో ఋతుక్రమం జరగటం లేదని మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైలవరం ఐసిడిఎస్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,టాటా ట్రస్ట్ సంయుక్తా ఆధ్వర్యంలో సిడిపివొ కె.పుష్పలత పర్యవేక్షణలో మంగళవారం మహిళల్లో జరిగే ఋతుక్రమం,ఆరోగ్యం, పరిశుభ్రత పై జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.ఉమాదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 2013 సంవత్సరం మే 28వ తేదీ ని 'ఋతుక్రమం డే' గ ప్రకటించినది. తెలిపారు. నాటి నుంచి ప్రతి ఏడాది మే నెల 28 వ తేదీన 'ఋతుక్రమం డే' జరుపుకుంటున్నామని తెలిపారు. పూర్వం మన పెద్దలు రుతుక్రమం సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకునేవారు కాదని,కాని నేటి కాలంలో నాప్ కిన్స్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ఋతుక్రమం సమయంలో సిగ్గుపడకుండా ఈ నాప్ కిన్స్ వాడుకోవాలని ఉమాదేవి సూచించారు. అయితే సరైన సమయం లో ఋతుక్రమం జరగకపోవడానికి కారణం బయట దొరికే వివిధ రకాల జంక్ ఫుడ్స్ తీసుకోవడమే అన్నారు. టాటా ట్రస్ట్ మేనేజర్ వివిఎన్ మాట్లాడుతూ ఋతుక్రమం సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.విజయ వాహిని ఫౌండేషన్ నుంచి విచ్చేసిన భార్గవి ఋతుక్రమం ఎలా జరుగుతుందో డెమో చేసి చూపించారు.విజయ వాహిని ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ ఋతుక్రమం సమయంలో తీసుకోవలసి న పౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం పిడి ఉమాదేవి టాటా ట్రస్ట్ ప్రతినిధులు,విజయ వాహిని ప్రతినిధు లు, సిడిపివొ పుష్పలత తో కలిసి ఋతుక్రమం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేసే పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్.రాజేశ్వరరావు,శిశు సంక్షేమ శాఖ అధికారులు సత్యవతి, భార్గవి రేణుక, లక్ష్మి భార్గవి, మంగమ్మ, ధన లతిత కుమతి, జాన్సన్,జీవన్, కిరణ్, భాగ్యలక్ష్మి,శిరీష,విజయ వాహిని ఫౌండేషన్ సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పని చేసిన అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్

● ఎన్టీఆర్ ఘాట్ లో అన్న ఎన్టీఆర్ కు నివాళులర్పించిన గుడివాడ టిడిపి అభ్యర్థి వెనగండ్ల రాము..




**హైదరాబాద్,మే 28 (వార్తాప్రభ) :** స్వర్గీయ అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ లో గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము నివాళులర్పించారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని, మరో వారం రోజుల తర్వాత వచ్చే అధికార ప్రకటనతో భారీ మెజారిటీతో గుడివాడలో టిడిపి జెండా ఎగరవేసి ఎన్టీఆర్ ఘన నివాళి అర్పిస్తానని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్న ఎన్టీఆర్ సేవలను రాము స్మరించుకున్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం, తెలుగు ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా ఉంటారన్నారు. తెలుగు ప్రజల ఆత్మబంధువు అన్న ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తెలుగు దేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపిన గొప్ప పాలనా దక్షుడు అన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారు.

# గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రజా వేదిక)లో ఘనంగా అన్న ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

● తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఒక్క ఎన్టీఆరే.. : మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి..

● ఎన్టీఆర్ ఆశయసాధనకు కలసి పనిచేద్దాం : సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి..





**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రజా వేదిక)లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కూటమి పార్టీల నాయకులు.. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ టిడిపి శ్రేణులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ అన్న ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే చిరకాలం పయనిస్తాం అని ప్రతినబూనారు. తెలుగు జాతి ఉన్నంతకాలం, యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటారు. సినీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, రారాజుగా వెలుగొందుతూనే తెలుగువారి ఆత్మగౌరవం కోసం రాజకీయాల్లోకి వచ్చారు. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి, ఆంధ్రులకు మద్రాసి అనే పిలుపును చెరిపేస్తూ, తిరుగుజాతి కీర్తిని దశ దిశల చాటి చెప్పారు. తెలుగు వెలుగు, తెలుగు జాతికి స్ఫూర్తి, కీర్తి.. అన్న ఎన్టీఆర్. యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ మన ప్రాంతానికి చెందినవారు కావడం, మనందరికీ ఎంతో గర్వకారణం. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్నగారి సేవలను స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపిన ఘనత ఎన్టీఆర్‌దే. భారీ మెజార్టీతో గుడివాడలో విజయం సాధించి, అన్న ఎన్టీఆర్ కు తామంతా నివాళి అర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ వార్డులు, గ్రామాల టిడిపి కమిటీల సభ్యులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ గుత్తా చంటి నేతృత్వంలో :** గుడివాడ నియోజకవర్గం బొమ్ములూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 101 జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ మరియు తెలుగుదేశం నాయకులు గుత్తా శివరామకృష్ణ (చంటి) గారు పాల్గొని నందమూరి తారక రామారావుకి గారికి పూల మాలవేసి కేక్ కట్ చేసి ఎన్టీ రామారావు గారికి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొర్ల సుబ్బారావు, గుత్తా జార్జ్, టిడిపి నవీన్ తెలుగుదేశం కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# మనోజ్, ఆర్య విష్ణు ల పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** మంగళవారం పట్టణమందు గల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో డాక్టర్ నందమూరి ప్రభాకరరావు రత్నకుమారి కుమారుడు నందమూరి మనోజ్ మరియు మనుమడు తోటకూర ఆర్య విష్ణుల (యు.ఎస్.ఏ) పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం మానవతా అడ్వైజరీ బోర్డు సభ్యురాలు నందమూరి పద్మజ గారి సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. మనోజ్ కి ఆర్య విష్ణువునకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా తెలియజేస్తున్నాము. అలాగే పద్మజ గారికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు, వైస్ చైర్మన్ వేణుగోపాలరావు, కోశాధికారి అన్నపురెడ్డి గోపి రెడ్డి కార్యవర్గ సభ్యులు చలువాది మోహనరావు, గంటా చంద్రశేఖర రావు, కోన రామారావు లు డైరెక్టర్ సీతారామస్వామి అడ్వైజర్ బోర్డు సభ్యులు నందమూరి పద్మజ శైలజ రాధ, కోన మణమ్మ, శివకుమార్ ఘంటసాల రామకృష్ణ సామి రామ్మోహన్ రావు, అప్పయ్య, లాయర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ప్రసాద్, రుద్ర, నాగవరప్పాడు సత్యనారాయణ లు మరియు ఇతర సభ్యులు విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేశారు

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: చిరంజీవి

● నేడు ఎన్టీఆర్ 101వ జయంతి

● ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా చిరు స్పెషల్ పోస్ట్

● ఎన్టీఆర్ కీర్తి అజరామరం అన్న చిరంజీవి


● ఎన్టీఆర్ చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచితమని వ్యాఖ్య



వార్తాప్రభ సినిమా..

నేడు ఎన్టీఆర్ 101వ జయంతి. ఈ సందర్భంగా ఆయనకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిరు.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితమని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావు గారిని ఈ రోజు గుర్తుచేసుకుంటూ.. వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను" అంటూ చిరు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక చిరంజీవి-ఎన్టీఆర్ కాంబోలో వచ్చిన ఏకైక సినిమా 'తిరుగులేని మనిషి'. ఈ సినిమా అప్పట్లో ఎంతో మంచి విజయాన్ని అందుకుంది. అప్పటి నుంచి వీరి మధ్య స్నేహ బంధం ఏర్పడింది. ఇద్దరూ తమ కెరీర్ లో స్టార్లుగా ఉన్నా కూడా కలిసినప్పుడు ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకొనేవారు. ఇక ఆ స్నేహాన్ని ఆయన తనయుడు నందమూరి బాలకృష్ణ ఇప్పుడు కొనసాగిస్తున్నాడు.

# మరోసారి రవితేజ జోడీ కడుతున్న శ్రీలీల!



టాలీవుడ్ లో కెరియర్ ను మొదలుపెడుతూనే రాకెట్ స్పీడ్ తో దూసుకుపోయిన కథానాయికల జాబితాలో శ్రీలీల కనిపిస్తుంది. అందం .. అభినయం .. డాన్స్ .. ఈ మూడు విషయాల్లో వంకపెట్టలేని హీరోయిన్ ఆమె. అలాంటి శ్రీలీలకు ఈ మధ్య వరుస పరాజయాలు ఎదురవుతూ రావడం ఆమె అభిమానులను నిరాశపరిచిన అంశం. శ్రీలీల చేసిన 'ఆదికేశవ' .. 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మెన్' సినిమాలు చాలా దారుణమైన పరాజయాలను చూశాయి. ఆ తరువాత వచ్చిన 'గుంటూరు కారం' యావరేజ్ టాక్ నే తెచ్చుకుంది. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' మాత్రమే సెట్స్ పై ఉంది. ఈ నేపథ్యంలో ఆమె మరోసారి రవితేజతో కలిసి సందడి చేయనుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం రవితేజ 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నాడు. ఆ తరువాత సినిమాను ఆయన సితార బ్యానర్లో చేయనున్నట్టుగా సమాచారం. ఈ సినిమాతో భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమా కోసం కథానాయికగా శ్రీలీలను తీసుకోనున్నారని సమాచారం. అదే నిజమైతే, 'ధమాకా' తరువాత ఈ జంట సందడి చేసే సినిమా ఇదే అవుతుంది.

# ప్రముఖ సినీనటుడు చిరంజీవికి గోల్డెన్ వీసా

● మెగాస్టార్‌కు గోల్డెన్ వీసా ఇచ్చిన యూఏఈ ● అభిమానుల్లో ఆనందం, నెట్టింట వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు ● వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభావంతులకు గోల్డెన్ వీసా ఇస్తున్న యూఏఈ



ప్రముఖ సినీ నటుడు చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. ఇటీవల పద్మవిభూషణ్ గెలుచుకున్న చిరంజీవికి తాజాగా గోల్డెన్ వీసా దక్కడంతో అభిమానుల ఆనందానికి అంతేలేకుండా పోయింది. నెట్టింట ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుందన్న విషయం తెలిసిందే. ఇన్వెస్టర్లు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ వీసాను అందిస్తోంది. గతంలో భారత చిత్రపరిశ్రమకు చెందిన షారుఖ్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ తదితరులు గోల్డెన్ వీసా అందుకున్నారు. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ కథ, రూ. 200 కోట్ల బడ్జెట్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని సమాచారం. మూవీలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌ల పేర్లను చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సీతాదేవి మృతి పట్ల మాజీ మంత్రి పిన్నమనేని...

● సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జిల సంతాపం



**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** స్వర్గీయ ఎర్నేని సీతాదేవి అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి లు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఆమె ఎంతో కృషి చేశారని.. చివరి రోజుల్లో సీతాదేవితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రోజులను తాము ఇప్పటికి మర్చిపోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి వ్యక్తి అయినా సీతాదేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పిన్నమనేని వెంకటేశ్వరరావు మరియు బాబ్జి లు భగవంతున్ని ప్రార్థించారు. ఓ వైపు సమాజ సేవ చేస్తూనే.. మరో వైపు రాజకీయాల్లో సీతాదేవి క్రియాశీలకంగా ముందే ఉండేవారన్నారు. తెదేపా తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఎన్టీఆర్ హయాంలో విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, గత కొన్నాళ్లుగా విజయ డెయిరీ డైరెక్టర్‌గా పాడి రైతుల అభ్యున్నతికి సీతాదేవి చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. రాష్ట్ర రైతాంగానికి సుపరిచితుడైన భర్త నాగేంద్ర మరణించి ఏడాది కాకుండానే.. సీతాదేవి కూడా కన్నుమూయడం బాధాకరమని పిన్నమనేని వెంకటేశ్వరరావు మరియు పిన్నమనేని బాబ్జి లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సీతాదేవి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా వారు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

● ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి.. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేసిన నాయకులు..



**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలతో నివాళులర్పించి.. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్.. వైయస్సార్ చూపిన మార్గంలో పయనిస్తూ వారి ఆశయాల సాధనకు ఎమ్మెల్యే కొడాలి నాని అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని వైసీపీ నాయకులు అన్నారు. ముఖ్యంగా మన ప్రాంతానికి చెందిన ఎన్టీఆర్ తెలుగు జాతి కోసం చేసిన సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరవరని పార్టీ నాయకులు కొనియాడారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశల చాటి, యుగపురుషుడైన ఎన్టీఆర్ ను కులమత, పార్టీలకతీతంగా తెలుగు ప్రజలందరూ గౌరవించుకుంటునారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుండూరి శేఖర్, తోట రాజేష్, బోయిన శేఖర్, చుండి బాబి, పుల్లేటికుర్తి కృష్ణ, కాకొల్లు ప్రసాద్ మరియు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొడాలి నాని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో.. :** ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణం నందు కీ.శే, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జీవిత కాల సభ్యులు పాలేటి శివ సుబ్రహ్మణ్యం (చంటి), వల్లభనేని లక్ష్మి వర ప్రసాద్ తదితరులు వారికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జీవిత సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, కమిటీ మాజీ సభ్యులు పర్వతనేని ఆనంద్, నర్రా రత్నశేఖర్, కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు మరియు మేనేజర్ ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188